జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | శుక్రవారం 4 జూలై 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# నిఘా నీడలో ఎమ్మెల్యేలు

నాన్ సీరియస్ కేటగిరీలోని ఎమ్మెల్యే జాబితా రెడీ

ప్రజాసమస్యలు పట్టించుకోకుండా ఎమ్మెల్యేగా బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించకుండా సొంత పనులపైనే దృష్టి పెడుతున్న ఎమ్మెల్యేల జాబితాను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.

వారు నియోజకవర్గానికి దూరంగా వ్యాపారాలు ప్రధానంగా వ్యాపకం చేసుకుంటూ కాలం వెళ్ల దీస్తున్న ఎమ్మెల్యేలకు సీరియస్ వార్నింగ్ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారని సమాచారం.



**విజయవాడ**

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు కొందరు ఎమ్మెల్యేలపై ఆగ్రహంతో ఉన్నారు. నాన్ సీరియస్ కేటగిరీలోని ఎమ్మెల్యే జాబితా రెడీ అవుతుంది. ప్రజాసమస్యలు పట్టించుకోకుండా ఎమ్మెల్యేగా బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించకుండా సొంత పనులపైనే దృష్టి పెడుతున్న ఎమ్మెల్యేల జాబితాను సిద్ధం చేస్తున్నట్లుసమాచారం. వారు నియోజకవర్గానికి దూరంగా వ్యాపారాలు ప్రధానంగా వ్యాపకం చేసుకుంటూ కాలం వెళ్ల దీస్తున్న ఎమ్మెల్యేలకు సీరియస్ వార్నింగ్ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారని సమాచారం. ఇప్పటికే పార్టీ రాష్ట్ర స్థాయి విస్తృత స్థాయి సమావేశంలో గైర్హాజరయిన ఎమ్మెల్యేలపై ఆగ్రహం వ్యక్తం చేసిన చంద్రబాబు నాయుడు యాభై మంది సమావేశానికి రాకపోవడానికి గల కారణాలను తెలుసుకుని వారిని వ్యక్తిగతంగా పిలిచి క్లాస్ పీకాలని నిర్ణయించారు. . కొందరు సమావేశానికి వచ్చి సంతకాలు చేసి వెళ్లడం కూడా చంద్రబాబు సీరియస్ అయ్యారు. పార్టీ అధినేతగా, ముఖ్యమంత్రిగా తాను సమావేశంలో ఎక్కువ సేపు సమావేశంలో గడిపితే కనీసం కూర్చునే ఓపిక లేని ఎమ్మెల్యేలను ఉపేక్షించడం అనవసరమని భావిస్తున్నారు. ఆధ్యాత్మక పర్యటనలకు, విదేశీ పర్యటనలకు వెళ్లడం మంచిదేనని, అయితే సమయం సందర్భం ఉండాలి కదా అని చంద్రబాబు నేతలను నిలదీసే అవకాశాలు కనిపిస్తున్నాయి. నేటి నుంచి తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమం ప్రారంభం కానుండటం, నెల రోజుల పాటు ఈ కార్యక్రమం జరగుతుండటంతో ఇది పూర్తయిన తర్వాత వ్యక్తిగతంగా ఎమ్మెల్యేలను ఒక్కొక్కరిని పిలిచి క్లాస్ పీకే అవకాశాలు కనిపిస్తున్నాయి. . నాటా, అటా సభలకు ముందుగానే అమెరికా ప్రయాణం పెట్టుకున్న వారి విషయంలోనూ చంద్రబాబు ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలిసింది. అయితే దీంతో పాటు ఇంటింటికి తొలి అడుగు కార్యక్రమంలో ఎలా పాల్గొన్నారన్న దానిపై కూడా - మిగతా3లో



## భారత్‌పై ‘ఆర్థిక బంకర్ బస్టర్’

- అమెరికాకు ఆందోళనలు తెలియజేశామన్న జైశంకర్
- తమ ఆందోళనలను ఆ సెనేటర్‌తో ఇప్పటికే పంచుకొన్నాం
- ఆ బిల్లు వాస్తవరూపం దాలిస్తే ఎదురయ్యే ఇబ్బందులపై తమకు అవగాహన ఉంది
- ఈ ప్రతిపాదన అమల్లోకి వస్తే.. రష్యా నుంచి పెద్దమొత్తంలో ముడి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం

## ఏమీ చేయలేని వాళ్లే శవ రాజకీయాలు

- జగన్‌పై సీఎం చంద్రబాబు ఫైర్
- సింగయ్య భార్యను బెదిరించి రాజకీయం చేస్తారా
- కారు కింద పడిన వ్యక్తిని ఆస్పత్రికి తరలించే ఓపిక కూడా లేదా
- నీతిమాలిన వాళ్లు, రౌడీలు రాజకీయాల్లో ఉన్నారు
- చిల్లిగవ్వ కూడా ఖర్చు చేయని వాళ్లు తమ ప్రభుత్వం గురించి మాట్లాడుతున్నారు
- బనకచర్ల ప్రాజెక్ట్‌తో ఎవరికీ నష్టం లేదు
- సముద్రంలోకి పోయే నీటిని వాడుకుంటే రెండు తెలుగు రాష్ట్రాలు బాగుపడతాయి




**చిత్తూరు**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగయ్య భార్యను బెదిరించి రాజకీయం చేస్తారా అని ప్రశ్నించారు. కారు కింద పడిన వ్యక్తిని ఆస్పత్రికి తరలించే ఓపిక కూడా లేదా అని నిలదీశారు. కనీస బాధ్యత, సామాజిక స్పృహ లేకుండా ప్రవర్తిస్తారా అని మండిపడ్డారు. కారు కిందపడిన వ్యక్తిని కుక్కపిల్ల మాదిరిగా పక్కన పడేస్తారా అని ఫైర్ అయ్యారు. ఏమీ చేయలేని వాళ్లే శవ రాజకీయాలు చేస్తుంటారని ధ్వజమెత్తారు. కుప్పంలో రెండోరోజు సీఎం చంద్రబాబు పర్యటించారు. కుప్పం ప్రభుత్వ ఆస్పత్రిలో ఇవాళ(గురువారం) ఏపీలోనే తొలి - మిగతా3లో



## ఎన్నికల్లో అసాధారణంగా ఓటర్లు పెరగడంపై ఈసీకి ఫిర్యాదు చేశాం

- ఈవీఎంలపై ఉన్న టెక్నికల్ అనుమానాలపై ఈసీకి వివరించాం
- గత ఎన్నికల్లో చివరి గంటలో పోలింగ్ శాతంపై వివరణ కోరాం
- కేంద్ర ఎన్నికల సంఘం మమ్మల్ని ఆహ్వానించింది.
- వైఎస్సార్‌సీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి
- చివరి గంటలో పోలింగ్ శాతంపై చర్చ..



## భాజపాతో ‘చేయి’కలిపింది

- కాంగ్రెస్‌తో మాకు పొత్తు లేదు: కేజ్రీవాల్
- ఉప ఎన్నికల్లో గుజరాత్‌లో అధికార భాజపాకు కాంగ్రెస్ సహకరించింది
- కాంగ్రెస్ సారథ్యంలో విపక్ష పార్టీలతో ఏర్పాటైన ‘ఇండియా’ కూటమి కేవలం గతఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికలకు ఉద్దేశించింది మాత్రమే

## పోలవరం ప్రాజెక్టును పరుగులు పెట్టిస్తున్నాం

మంత్రి నిమ్మల రామానాయుడు

“2014-19 మధ్య తెదేపా హయాంలో జలవనరుల శాఖ కింద రూ.70వేల కోట్లు ఖర్చు చేశాం

పూర్తికాదు అనుకున్న పోలవరం ప్రాజెక్టును పరుగులు పెట్టిస్తున్నాం

2027 నాటికి ప్రాజెక్టు పూర్తిచేసేలా పనులు కొనసాగుతున్నాయి

వరదల్లోనూ పోలవరం పనులు ఆగకుండా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నాం”



# ఏమీ చేయలేని వాళ్లే శవ రాజకీయాలు

-మొదటిపేజీ తరువాయి

డిజిటల్ నెర్వ్ సెంటర్‌ని ప్రారంభించారు. అనంతరం మీడియాతో సీఎం చంద్రబాబు మాట్లాడారు. నీతిమాలిన వాళ్లు, రౌడీలు రాజకీయాల్లో ఉన్నారని సీఎం చంద్రబాబు విమర్శిం చారు. చిల్లిగవ్వ కూడా ఖర్చు చేయని వాళ్లు తమ ప్రభుత్వం గురించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. దోచుకోవడమే తప్ప ఇవ్వడం తెలియని వాళ్లతో రాజకీయాలు చేయాల్సి వస్తోం దని ఆందోళన వ్యక్తం చేశారు. పేదలను మీరు ఆదుకోకపోగా.. పనిచేస్తున్న తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తారా అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు పనులు తాత్కాలికం.. చేసిన పనులే శాశ్వతమని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. తానేప్పుడూ తప్పుడు ప్రచారాలతో రాజకీయాలు చేయలేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.




**బనకచర్ల ప్రాజెక్ట్‌పై సీఎం క్లారిటీ...**

బనకచర్ల ప్రాజెక్ట్‌తో ఎవరికీ నష్టం లేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సముద్రంలోకి పోయే నీటిని వాడుకుంటే రెండు తెలుగు రాష్ట్రాలు బాగుపడతాయని చెప్పుకొచ్చారు. తెలంగాణ ప్రాజెక్ట్‌లని తానేప్పుడూ వ్యతిరేకించలేదని క్లారిటీ ఇచ్చారు. నీటి సమస్య పరిష్కారమైతే తెలుగువారు బాగుపడతారని ఉద్ఘాటించారు. రైతులను అన్నివిధాలా ఆదుకునే ప్రభుత్వం తమదని వెల్లడించారు. తమ ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తోందని చెప్పుకొచ్చారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇచ్చామని స్పష్టం చేశారు. అనర్హులకు పెన్షన్ తీసేస్తే వైసీపీ నేతలు రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు సీఎం చంద్రబాబు.

**మామిడి రైతుల కష్టాలపై సమీక్ష..**

అలాగే.. మామిడి రైతుల కష్టాలపై సీఎం చంద్రబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. దిగుబడి పెరిగినందుకే మామిడి ధర తగ్గిందని తెలిపారు. రైతులను ఆదుకుంటాం, కేంద్ర ప్రభుత్వ సాయం కూడా తీసుకుంటామని అన్నారు. మామిడి రైతులకు తాము చేసినంత సాయం గతంలో ఎవరైనా ఇచ్చారా అని ప్రశ్నించారు. శవ రాజకీయాలు చేసే వారు మామిడి రైతులపై ప్రేమ కురిపిస్తున్నారని అన్నారు. రైతుల ఇబ్బందులను తాము పరిష్కరిస్తామని.. రైతులకూ తమపై నమ్మకం ఉందని ఉద్ఘాటించారు. మామిడి రైతుల గురించి.. వ్యవసాయం, హార్టీకల్చర్ గురించి ఏ మాత్రం పట్టించుకోని వారు ఇప్పుడు మాట్లాడతారా, మైక్రో సబ్సిడీలిచ్చారా అని ప్రశ్నించారు. హంద్రీనీవా పనులను తామే చేపడుతున్నామని స్పష్టం చేశారు. ఈ ఏడాదిలోనే రూ.3980 కోట్లు ఖర్చు పెడుతున్నామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఆధునిక పద్ధతుల ద్వారా వ్యవసాయంలో లాభాలు వస్తాయని తెలిపారు. ఫుట్ ప్రాసెసింగ్ ఇంటర్నేషనల్ మార్కెటింగ్‌పై చర్చిస్తున్నామని అన్నారు. మారిన ఆహారపు అలవాట్లకు అనుగుణంగా పంటలను సాగు చేయాలని సూచించారు. ప్రపంచంలో ఆహారపు అలవాట్లు మారాయని చెప్పుకొచ్చారు. ఏ పంట వేస్తే లాభదాయకమో కూడా ఆలోచిస్తున్నామని అన్నారు. తమిళనాడులో లేని ఫుడ్ ప్రాసెసింగ్ ఏపీలో ఉందని ఉద్ఘాటించారు. సుపరిపాలనలో తొలిఅడుగులో భాగంగా ఇంటింటికీ వెళ్తున్నామని వెల్లడించారు సీఎం చంద్రబాబు.

**వైద్య రికార్డులు డిజిటలైజ్ చేస్తాం..**

ఏపీలోనే తొలి డిజిటల్ నెర్వ్ సెంటర్‌ని కుప్పంలో ఏర్పాటు చేశామని సీఎం చంద్రబాబు తెలిపారు. టాటా సంస్థ సహకారంలో వ్యక్తిగత వైద్య రికార్డులను డిజిటలైజ్ చేసేలా డీజీ నెర్వ్ సెంటర్ కార్యకలాపాలు చేపడుతున్నామని తెలిపారు. కుప్పంలోని 13 ప్రాథమిక వైద్యా ఆరోగ్య కేంద్రాల్లో డిజిటల్ నెర్వ్ సెంటర్ సేవలు ప్రారంభిస్తామని చెప్పారు. డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా ఏరియా ఆస్పత్రి పీహెచ్సీలు - 13, విలేజ్ హెల్త్ సెంటర్లు- 92లని అనుసంధానం చేస్తున్నామని వెల్లడించారు. వ్యక్తిగత వైద్య రికార్డుల ద్వారా నిరంతరం పర్యవేక్షణ ఉండేలా డిజిటల్ నెర్వ్ సెంటర్ సేవలు ప్రారంభించామని పేర్కొన్నారు. సకాలంలో రోగనిర్ధారణ, వైద్య నిపుణుల అపాయింట్‌మెంట్, వ్యక్తిగత కౌన్సెలింగ్ తదితర సేవలను డిజిటల్ నెర్వ్ సెంటర్ అందించనుందని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. వర్చువల్ విధానంలోనూ రోగికి వైద్య నిపుణులను అందుబాటులోకి తీసుకువచ్చి చికిత్స అందించే వెసులుబాటును తీసుకువస్తామని తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవా పథకం సేవలు, ప్రైవేటు ఆస్పత్రులతో అనుసంధానం కూడా నెర్వ్ సెంటర్ ద్వారా చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నామని వెల్లడించారు. రోగనిర్ధారణ, ఆరోగ్య సేవలు, స్క్రీనింగ్ టెస్టులు, తదుపరి ఫాలో అప్ ఉండేలా డీజీ నెర్వ్ సెంటర్ సేవలు ఉంటాయని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ప్రజా ఆరోగ్యానికి సంబంధించి అన్ని వివరాలను ఒక్క చోట చేర్చేలా డిజినెర్వ్ సెంటర్ పనిచేస్తుందని వివరించారు. మొదటి దశలో కుప్పం, రెండో దశలో చిత్తూరు జిల్లాలోని అన్ని ప్రాంతాలకు డిజిటల్ నెర్వ్ సెంటర్ విస్తరిస్తున్నామని చెప్పుకొచ్చారు. మూడో దశలో ఏపీవ్యాప్తంగా డిజిటల్ నెర్వ్ సెంటర్ సేవలను విస్తరించేలా ప్రణాళిక చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# బాలినేని ప్లాన్ ఏంటీ



**ఒంగోలు :** మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులు రెడ్డి వైసీపీకి రాజీనామా చేసి జనసేనలో చేరిపోయారు. అయితే తనకు పట్టున్న ఒంగోలు కార్పొరేషన్ కు చెందిన కార్పొరేటర్లను అయితే తనతో పాటు జనసేనలోకి తీసుకు వచ్చారు. అయితే మరికొందరు కీలక నేతలను పార్టీలోకి తీసుకు రావాలన్న ఆయన ఆలోచన మాత్రం కార్యరూపం దాల్చడం లేదని తెలిసింది. కానీ బాలినేని ఆలోచన వేరే విధంగా ఉందని అంటున్నారు. అందుకోసమే ఆయన మౌనంగా ఉన్నారని సమాచారం. బాలినేని శ్రీనివాసులు రెడ్డి జనసేనలోనే ఉండి వచ్చే ఎన్నికల్లో తన అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి సిద్ధమవుతున్నారని తెలిసింది. బాలినేని శ్రీనివాసులు రెడ్డి తిరిగి వైసీపీలో చేరేందుకు మాత్రం సుముఖంగా లేరు జనసేనలోనే ఉండి తిరిగి ఒంగోలు నియోజకవర్గం నుంచి 2029 ఎన్నికల్లో పోటీ చేయడానికి ప్లాన్ సిద్ధం చేసుకుంటున్నారట. బాలినేని శ్రీనివాసులు రెడ్డి కాంగ్రెస్ లో ఉన్నప్పటి నుంచే ప్రకాశం జిల్లాను తన చెప్పు చేతల్లో పెట్టుకుని ఉన్నారు. నాడు పీసీసీ చీఫ్ గా, తర్వాత ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డికి సమీప బంధువు కావడంతో ఆయన చెప్పిందే మాట.. చేసిందే శాసనం అన్నట్లు ఉండేది. నాటి నుంచి 2019 ఎన్నికల వరకూ బాలినేని శ్రీనివాసులు రెడ్డి చెప్పిన వారికే టిక్కెట్లు దక్కేవి. అందుకే బాలినేని అందరు నేతలతో టచ్ లో ఉంటారు. వారు కూడా బాలినేని ప్రాపకం కోసం పాకులాడేవారు. అలాంటిది 2024 ఎన్నికల్లో ఓటమి తర్వాత బాలినేని వైసీపీకి రాజీనామా చేయడం, తర్వాత జనసేనలో చేరిపోవడం ఆశ్చర్యానికి గురి చేశాయి.. 2026 నాటికి నియోజకవర్గాల పునర్విభజన పూర్తవుతుంది. ప్రస్తుతం ఉన్న రిజర్వ్ డ్ నియోజకవర్గాలు జనరల్ కు మారే అవకాశముంది. ప్రస్తుతం ఒంగోలు టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్న దామచర్ల జనార్ధన్ కు బాలినేని శ్రీనివాసులు రెడ్డికి మధ్య పొసగడం లేదు. బాలినేనిని దామచర్ల శత్రువుగానే చూస్తారు. ప్రత్యర్థిగానే పరిగణిస్తానని దామచర్లజనార్ధన్ ఓపెన్ స్టేట్ మెంట్ ఇచ్చారు. జనసేనలో ఉన్న కీలక నేతలు కూడా దామచర్ల జనార్ధన్ వెంట ఉన్నారు. దామచర్ల జనార్ధన్ సొంత ఊరు కొండపి నియోజకవర్గంలో ఉంది. కొండపి ప్రస్తుతం రిజర్వ్ డ్ నియోజకవర్గంగా ఉంది. అక్కడ మంత్రి స్వామి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆ నియోజకవర్గంలో దామచర్ల కుటుంబానికి మంచిపట్టుంది.నియోజకవర్గాల పునర్విభజన లో భాగంగా కొండపి జనరల్ కేటగిరీగా మారితే దామచర్ల జనార్ధన్ ను తెలుగుదేశం పార్టీ అక్కడకు పంపే అవకాశముంది. దామచర్ల జనార్ధన్ కూడా తనకు ఒంగోలు కంటే కొండపి నియోజకవర్గం సేఫ్ అని ఖచ్చితంగా భావిస్తారని బాలినేని లెక్కలు వేసుకుంటున్నారు. అప్పుడు తాను ఒంగోలు నియోజకవర్గం నుంచి జనసేన నుంచి పోటీ చేస్తే ఖచ్చితంగా గెలుస్తానని బాలినేని శ్రీనివాసులు రెడ్డి భావిస్తున్నారు. అందుకే ప్రస్తుతానికి సైలెంట్ గాఉండాలని జనసేన అధినేత పవన్ కల్యాన్ నుంచి సంకేతాలు రావడంతో ప్రస్తుతం హైదరాబాద్ నుంచి ఒంగోలుకు అప్పుడప్పుడు వచ్చి తన అనుచరులను కలసి చర్చించి వెళుతున్నారు.

# సిద్ధార్థ కౌశల్ రాజీనామా వెనుక



**గుంటూరు :** ఆంధ్రప్రదేశ్ ఐపీఎస్ సిద్ధార్థ్ కౌశల్ స్వచ్ఛంద పదవి విరమణకు దరఖాస్తు చేశారు. యువ ఐపీఎస్ అధికారి అని కౌశల్ వీఆర్ఎస్ కు దరఖాస్తు చేయడంతో వైసీపీ నేతలు ప్రభుత్వ వేధింపుల కారణంగానే రాజీనామా చేస్తున్నట్లుగా ప్రచారం ప్రారంభించారు. దీంతో సిద్దర్థ కౌశల్ ఓ లేఖ విడుదల చేశారు. స్వచ్ఛంద పదవీ విరమణ చేయాలనే తన నిర్ణయం వ్యక్తిగత కారణాలు, దీర్ఘకాలిక లక్ష్యాలు, అలాగే కుటుంబ ప్రాధాన్యతల కారణంగా వీఆర్ఎస్ నిర్ణయం తీసుకున్నాననిప్రకటించారు. వేధింపులు లేదా ఇతర బలవంతం కారణంగా తన రాజీనామా జరిగిందనే ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు, అలాంటి వాదనలను "నిరాధారమైనవి, తప్పుదారి పట్టించేవి" అని ఆయన స్పష్టం చేశారు. సిద్ధార్థ కౌశల్ తన సర్వీసు విషయంలో సంతృప్తిగా ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో తన పదవీకాలాన్ని తన జీవితంలో "అత్యంత సంతృప్తికరమైన , సుసంపన్నమైన ప్రయాణం" అని పేర్కొన్నారు. సిద్ధార్థ కౌశల్ 2000 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. ఆయన సర్వీసులో కేవలం పదిహేనేళ్లు మాత్రమే అయ్యాయి. కృష్ణ, ప్రకాశం వంటి పలు జిల్లాల్లో ఎస్పీగా పని చేస్తున్నారు. ప్రస్తుతం డీజీపీ ఆఫీసులో అడ్మిన్ ఎస్పీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ప్రభుత్వం మారిన తర్వాత కూడా ఆయనకు పోస్టింగులు దక్కాయి. ఆయనపై ఎలాంటి విచారణలు జరగడలేదు. ఆరోపణలు కూడా లేవు. టీడీపీ నేతలు కూడా ఆయనపై ఎలాంటి ఆరోపణలు చేయలేదు. అయితే వైఎస్ఆర్‌సీపీ హయాంలో పలువురు ఐపీఎస్ అధికారులు నిబంధనలను అతిక్రమించి.. టీడీపీ నేతలపై తప్పుడు కేసులు పెట్టారని,అలాంటి వారిని వదిలేది లేదని టీడీపీ నేతలు చెబుతున్నారు. ఏడాది నుంచి చాలా మంది ఐపీఎస్‌లకు పోస్టింగులు దక్కలేదు. ఇంటలిజెన్స్ చీఫ్ గా పని చేసిన సీతారామాంజనేయులు జైలుకు వెళ్లాల్సి వచ్చింది. సినీ నటి జత్వానీ కేసులో పలువురు ఐపీఎస్‌లు జైలుకు వెళ్లాల్సి ఉండగా.. ప్రభుత్వం చూసీ చూడనట్లుగా వ్యవహరించడంతో వారు ప్రస్తుతానికి బయటే ఉన్నారు. అయితే వారికి పోస్టింగులు లభించలేదు. ఇలాంటి వారి జాబితాలో సిద్ధార్థ కౌశల్ ఎప్పుడూ లేరు. ఐపీఎస్ గా ఆంధ్రప్రదేశ్ లో పని చేయడం కన్నా.. ఢిల్లీలో కుటుంబంతో ఉండాలని.. ఆయన కుటుంబం ఒత్తిడి చేసినట్లుగా చెబుతున్నారు. కార్పొరేట్ సంస్థలో మంచి పోస్టింగ్ లభించడంతో ఆయన వీఆర్ఎస్ నిర్ణయం తీసుకున్నారని చెబుతున్నారు. ఏపీ ప్రభుత్వానికి, సీనియర్లకు, సహచరులకు, జూనియర్లకు, మరియు తనకు సేవ చేసే అవకాశం ఇచ్చిన ప్రతి పౌరుడికి కృతజ్ఞతలు తెలిపారు. తమ మద్దతుతోనే తాను ఈ స్థితికి చేరినట్టు పేర్కొన్నారు.ముందుకు సాగుతున్న తాను, సమాజానికి కొత్త రీతుల్లో సేవ చేయాలని, కృతజ్ఞత, స్పష్టత, దృఢ సంకల్పంతో ముందుకు వెళ్లాలని తన సంకల్పాన్ని తెలియజేశారు. సిద్ధార్థ కౌశల్ దాదాపు నెల రోజులుగా విధులకు హాజరుకావడం లేదు. గతంలో కృష్ణా, ప్రకాశం, వైఎస్సార్ జిల్లాల్లో ఎస్పీగా ఆయన కీలక బాధ్యుతలు నిర్వర్తించారు. వీఆర్ఎస్‌ను ప్రభుత్వం ఆమోదించిన తరువాత ఢిల్లీలో కార్పొరేట్ కంపెనీలో చేరాలని భావిస్తున్నట్టు టాక్.

## వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఐటీ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా విజయ్‌భాస్కర్‌రెడ్డి



**తాడేపల్లి:** వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఐటి వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ప్రకాశం జిల్లాకు చెందిన చిట్యాల విజయ భాస్కర్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. గీతం విశ్వవిద్యాలయం నుంచి కంప్యూటర్ సైన్స్‌లో గోల్డ్ మెడల్ సాధించిన విజయ భాస్కర్ రెడ్డి బెంగళూరులో 2010వ సంవత్సరంలో వైఎస్సార్ ఇంటెలెక్చువల్ ఫోరం స్థాపించారు. ఈ ఫోరం ఆధ్వర్యంలో బెంగళూరు, పూణే నగరాల్లో ఐటి ఉద్యోగులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులతో పలు సమావేశాలు, బహిరంగ సభలు నిర్వహించారు. ప్రతిష్టాత్మక పులివెందుల, కడప ఉపఎన్నికల్లో ఫోరం టీం సభ్యులతో కలిసి ఇంటింటి ఎన్నికల ప్రచారంలో పాల్గొని పార్టీ గెలుపు కోసం కృషి చేశారు. పార్టీ పెట్టక ముందు వైఎస్ జగన్ తలపెట్టిన ఓదార్పు యాత్రలో చురుకుగా పాల్గొన్నారు. అప్పటి నుంచి తాను తన ఉద్యోగ, వ్యాపార బాధ్యతలను నిర్వహిస్తూ తాను ఎంతగానో ఆదర్శంగా తీసుకుని ప్రేరణ పొందిన నాయకుడు వైఎస్ జగన్‌తో సుదీర్ఘ ప్రయాణం కొనసాగిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి తన సేవలను అందిస్తూ వస్తున్నారు. అలానే ఇటీవల తన తాత పేరు మీద ఒక ట్రస్ట్ నెలకొల్పి పలువురు బాధితులకు ఆర్థిక సహాయాన్ని అందించారు. తన మండల పరిధిలోని అన్నీ ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. తెలంగాణా రాష్ట్రంలో తాను ఎన్నో ఏళ్లుగా చేపడుతున్న పలు సేవా కార్యక్రమాలకు గాను ఇటీవల ప్రతిష్టాత్మక సౌత్ ఇండియా సిఎస్ఆర్ అవార్డు అందుకున్నారు. చిట్యాల విజయ భాస్కర్ రెడ్డి పార్టీ అభివృద్ధికి చేస్తున్న కృషి, వృత్తిపరమైన అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని పార్టీకి చెందిన కీలకమైన రాష్ట్ర ఐటి విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా చిట్యాల విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ తాను ఎంతగానో అభిమానించే పార్టీ అధినాయకులు జగన్ అన్న నాయకత్వంలో కీలకంగా పనిచేసే అవకాశం రావడం చాలా అదృష్టం అని తెలిపారు. తనకు అప్పగించిన ఈ బాధ్యతను రాష్ట్ర విభాగ అధ్యక్షులు, అన్ని స్థాయిలలోని కమిటీ సభ్యులతో కలిసి సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. బెంగళూరు, హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, చెన్నై, ముంబయి, పూణే లాంటి వివిధ నగరాల్లో పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఐటి, ఇతర నిపుణులను సమన్వయం చేసుకుంటూ పార్టీ అభ్యున్నతికి తన వంతుగా శక్తి వంచనలేకుండా అంకిత భావంతో కృషి చేస్తానని తెలియజేశారు. వైఎస్సార్ స్ఫూర్తిని, ఆశయాలను అనుసరిస్తూ ఈ బృహత్తర బాధ్యతలను అప్పగించిన జగనన్నకు జీవితాంతం రుణపడి ఉంటానని ఆయన తెలిపారు.

## ఎన్నికల్లో అసాధారణంగా ఓటర్లు పెరగడంపై ఈసీకి ఫిర్యాదు చేశాం

ఢిల్లీ: వైఎస్సార్‌సీపీ నేతల బృందం ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసింది. ఈ సందర్భంగా గతంలో ఈవీఎంల పనితీరుపై ఎన్నికల కమిషన్‌కు వైఎస్సార్‌సీపీ బృందం ఫిర్యాదు చేసింది. దీంతో, ఈ అంశాలపై వివరణ ఇచ్చేందుకు వైఎస్సార్‌సీపీని ఈసీ ఆహ్వానించింది. దీంతో, ఈసీ దృష్టికి పలు కీలక అంశాలను తీసుకెళ్లినట్టు పార్టీ నేతలు తెలిపారు. వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నేత వైవీ సుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ లోక్‌సభ పక్ష నేత మిథున్ రెడ్డి, మాజీ ఎంపీ బెల్లాన్న చంద్రశేఖర్, పార్టీ నేత లోకేష్ రెడ్డిల బృందం గురువారం ఉదయం ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘంతో భేటీ అయ్యింది. ఈ సందర్భంగా గత ఎన్నికల్లో చివరి గంటల్లో అకస్మాత్తుగా పోలింగ్ శాతం పెరగడం, అసాధారణంగా ఓటర్లు పెరగడం తదితర అంశాలను ఈసీ దృష్టికి నేతల బృందం తీసుకెళ్లింది. అనంతరం, వైఎస్సార్‌సీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడుతూ..' ఎన్నికల్లో అసాధారణంగా ఓటర్లు పెరగడంపై ఈసీకి ఫిర్యాదు చేశాం. ఈవీఎంలపై ఉన్న టెక్నికల్ అనుమానాలపై ఈసీకి వివరించాం. గత ఎన్నికల్లో చివరి గంటలో పోలింగ్ శాతంపై వివరణ కోరాం. కేంద్ర ఎన్నికల సంఘం మమ్మల్ని ఆహ్వానించింది. ఓటర్ లిస్టు, పోలింగ్ సరళి తదితరంశాలపై చర్చలు జరిగాయి. 2024 ఎన్నికల్లో ఈవీఎంలపై అనుమానాలు ఉన్నాయి. వాటిని నివృత్తి చేయాల్సిన అవసరం ఉంది. కొన్ని నియోజకవర్గాల్లో ఈవీఎంల ఓట్లకు, వీవీప్యాట్లను పోల్చి చూడాలని చెప్పాం. ఈవీఎంలలో బ్యాటరీలపైన కూడా సందేహాలు ఉన్నాయి. ఏపీలో సాయంత్రం 6 గంటల తర్వాత ఎక్కువ నియోజకవర్గాలలో పోలింగ్ శాతం పెరిగింది. ఆరు తర్వాత జరిగిన పోలింగ్‌లో దాదాపు 50 లక్షలు ఓట్లు పోలయ్యాయి. దీనిపై ఎంక్వైరీ చేయాలి. విజయనగరం పార్లమెంట్ ఎన్నికలలో ఈవీఎం ఓట్లు, వీవీప్యాట్ కంపారిజన్ చేయమని కోరాము. కానీ, వీవీప్యాట్ల కంపారిజన్ చేయమని ఈసీ తెగేసి చెప్పింది. సీసీ టీవీ ఫుటేజ్ విడుదల చేయాలని అడిగితే నిరాకరించారు. ఈ వ్యవహారంలో పారదర్శకత లేదు. అందుకే బ్యాలెట్ విధానంలో ఎన్నికలు జరగాలి. రాయచోటిలో ఓటర్ల సంఖ్య చాలా పెరిగింది. బీహార్ తరహాలో ఏపీలో కూడా స్పెషల్ ఇంటెన్సిపై రివిజన్ చేయాలని కోరాము. దానికి ఈసీ ఒప్పుకుంది. హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గం 38వ పోలింగ్ బూత్‌లో అసెంబ్లీ, పార్లమెంట్‌కు భిన్నమైన పోలింగ్ నమోదు అయ్యింది. వచ్చే ఎన్నికలు బ్యాలెట్ విధానంలో జరగాలి. అభివృద్ధి చెందిన దేశాల్లో బ్యాలెట్ విధానం అమల్లో ఉంది. ఎన్నికలు పారదర్శకంగా జరగాలంటే బ్యాలెట్ పేపర్‌తో ఎన్నికలు జరగాలి' అని చెప్పుకొచ్చారు.

## పోలవరం ప్రాజెక్టును పరుగులు పెట్టిస్తున్నాం

**సీతానగరం:** తూర్పుగోదావరి జిల్లా పురుషోత్తపట్నం పంప్‌హౌస్ మోటార్లను జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆన్ చేశారు. అనంతరం గోదావరికి మంత్రి జలహారతి ఇచ్చారు. ఈ సందర్భంగా రామానాయుడు మీడియాతో మాట్లాడారు. "2014-19 మధ్య తెదేపా హయాంలో జలవనరుల శాఖ కింద రూ.70వేల కోట్లు ఖర్చు చేశాం. పూర్తికాదు అనుకున్న పోలవరం ప్రాజెక్టును పరుగులు పెట్టిస్తున్నాం. 2027 నాటికి ప్రాజెక్టు పూర్తిచేసేలా పనులు కొనసాగుతున్నాయి. వరదల్లోనూ పోలవరం పనులు ఆగకుండా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నాం" అని మంత్రి తెలిపారు.

**18 మండలాలకు చేరనున్న గోదావరి జలాలు**

పురుషోత్తపట్నం నుంచి విడుదలైన గోదావరి జలాలు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 18 మండలాలకు చేరనున్నాయి. సుమారు లక్షన్నర ఎకరాలకు సాగునీరు అందనుంది.

## నిఘా నీడలో ఎమ్మెల్యేలు

-మొదటిపేజీ తరువాయి

నివేదికలు తెప్పించుకునే అవకాశముంది. ఎమ్మెల్యేలు స్వయంగా ఇంటికి వెళుతున్నారా? లేక తమ అనుచరులును పంపుతున్నారా? అన్న దానిపై కూడా నివేదికలు ఎప్పటికప్పుడు కేంద్ర పార్టీ నుంచి నివేదికలు తెప్పించుకునే అవకాశాలున్నాయి. చంద్రబాబు పార్టీ పరమైన కార్యక్రమాలను నిర్లక్ష్యం చేస్తే సహించకూడదని నిర్ణయించుకున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ప్రజలకు అందుబాటులో ఉండని వారిని వదులుకునేందుకు కూడా సిద్ధమని చెబుతున్నారు. ఇప్పటికి ఏడాదే అయింది కాబట్టి.. హెచ్చరికలు జారీ చేస్తున్నారని.. సీరియస్ గా తీసుకోని వారి విషయంలో.. తర్వాత ఎంత ఒత్తిడి చేసినా ప్రయోజనం ఉండదని అంటున్నారు.

## కూటమిలో కుదుపు తప్పదా

**విశాఖపట్టణం :** ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ నేతలు అసంతృప్తిగా ఉన్నారని అర్థమవుతుంది. తమను అస్సలు పరిగణనలోకి తీసుకోవడం లేదని భావిస్తున్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత తమను పట్టించుకోవడం లేదని గట్టిగా విశ్వసిస్తున్నట్లుంది. కూటమి ధర్మాన్ని సక్రమంగా పాటించలేదన్న అభిప్రాయం ఎక్కువ మందిలో వ్యక్తమవుతుంది. బీజేపీ నేతలు అసహనం బహిరంగ వేదికలపైన కూడా వినిపిస్తుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భర్తీ అయిన నామినేటెడ్ పదవుల విషయంలోనూ బీజేపీకి అన్యాయం జరుగుతుందని, అదేమంటే తమను తక్కువ ఓటింగ్ శాతం ఉన్న పార్టీగా టీడీపీ పరిగణించడం ప్రధాన కారణంగా కమలం పార్టీ నేతలు చూస్తున్నారు.

# సంపాదకీయం

## నాణ్యత, నైపుణ్యాలు లేని

# చదువులేల?

పుస్తకాల బరువులు పెరుగుతున్నాయి. బట్టీచదువులతో జ్ఞానం విద్యార్థుల మస్తకాలను తాకడంలేదు. నేటి విద్యావ్యవస్థలో చోటుచేసుకుంటున్న హంగులు, ఆర్భాటాలు, ప్రచారాలు 'విగ్రహం పుష్టి- నైవేద్యం నష్టి' అనే సామెతను తలపిస్తున్నది. పిల్లల చదువులవలన తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోయశక్యం గాని విధంగా తయారైంది. చిన్న వయసు చదువుల పేరుతో నీరుగారిపోతున్నది. వ్యాపారంగా మారిన చదువుల వలన బాల్యం మొద్దుబారిపోతున్నది. నేటి చదువులు పుస్తకాలు మోయడానికి, బట్టీ పట్టి, ర్యాంకులు సాధించడానికే పరిమితం కావడం వలన ప్రతిభకు నిర్వచనం మారిపోయింది. ప్రపంచం విజ్ఞాన రంగంలో ఎంతో ముందుకు దూసుకుపోతున్నది. ఇతర గ్రహాలపై అన్వేషణ కొనసాగుతున్నది. భారతదేశం కూడా సూర్యచంద్రాదులపై పరిశోధనలు చేస్తున్నది. అంతరిక్షంలోను, అణు, సాంకేతిక రంగాల్లోను దేశం ముందుకు దూసుకుపోతుంటే, ఇంకా మన విద్యా వ్యవస్థలో పరిశోధనాత్మకతకు, సాంకేతికతకు తావివ్వకుండా కంఠస్థంతో విద్యార్థులు కాలం నెట్టుకురావడం దేనికి సంకేతం? కృత్రిమ మేధస్సు ఉగ్రూతలూగిస్తూ ఉరకలేస్తుంటే, సాంఘిక మాధ్యమాలు వీక్షకులకు ఊపిరి సలపనీయడం లేదు. అంతరిక్షంలో అద్భుతాలు జరుగుతున్నాయి. స్పేస్‌వాక్ చేసి అంతరిక్షయానంలో ఎదురైన ఆటంకాలను అవలీలగా జయించి విజేతగా భూమికి అడుగిడిన సునీతా విలియమ్స్ సాహసాన్ని చూశాం. అంతరిక్షంలోకి అడుగిడిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లాకు శుభాసీస్సులందించాం. విజ్ఞానం ఇంతగా వికసించి, గ్రహాంతరయానానికి దారులు వెదుకుతుంటే, ఇంకా మనం విద్యావ్యవస్థను మారుతున్న కాలానికి అనుగుణంగా మార్పులు చేసుకోలేక ఇబ్బందులుపడుతున్నాం. బట్టీ చదువులకు స్వస్తి చెప్పలేకపోతున్నాం. ఇంకా మార్కులు, ర్యాంకులంటూ మూస పద్ధతిలోనే పయనిస్తున్నాం.బండెడు పుస్తకాలను విద్యార్థులకు అంటగట్టి, ఫీజుల పేరుతో మోయలేని ఆర్థిక భారాన్ని తల్లిదండ్రులనెత్తిన పెట్టడం భావ్యమా? మారుతున్న కాలానికి అనుగుణంగా చదువుల్లో గుణాత్మకమైన మార్పురావాలి. విద్యార్థుల భవిష్యత్తుకోసం ఉపాధ్యాయులు నిరంతరం శ్రమించాలి.విద్యాబోధనలో సులభమైన పద్ధతులు అందుబాటులోకి వచ్చాయి. వాటిని అందుకుని నాణ్యతా ప్రమాణాలగల విద్యను భావితరాలకు అందించాలి.విద్యార్థులకు ఉపాధ్యాయులకు మధ్య గల సంబంధం కేవలం తరగతి గదులకే పరిమితమయ్యే గురుశిష్యుల సంబంధం మాత్రమే కారాదు. విజ్ఞానాన్ని ప్రపంచం నలుచెరగులా వ్యాపింప చేసి, అభివృద్ధికి ఆలంబనగా ఉండాలి. ఉపాధ్యాయులు నవప్రపంచ నిర్మాతలు. విద్యార్థులకు మార్గ నిర్దేశకులు. విశ్వానికి వెలుగురేఖలు ఉపాధ్యాయులు. అజ్ఞానమనే అంధకారంనుండి విజ్ఞానమనే వెలుగువైపు పయనింప చేసే శక్తి కేవలం ఉపాధ్యాయులకే సాధ్యం. ప్రపంచ ప్రగతి సాధన ఉత్తమ విద్య ద్వారా మాత్రమే సాధ్యం. ఉత్తమ నాణ్యతా ప్రమాణాలను నెలకొల్పి, విద్యార్థుల్లో నైపుణ్యానికి ఉపాధ్యాయులు, విద్యావంతులు కృషి చేయాలి. కంఠస్థం చేయడం వలన కంఠశోష తప్ప ప్రయోజనం శూన్యం. దురదృష్టవశాత్తూ ఈనాటికీ ప్రపంచంలో చాలా మందికి విద్యావకాశాలు గగనకుసుమంలా మారాయి. కొన్నిదేశాల్లో స్త్రీలకు చదువుకునే స్వేచ్ఛ లేదు. మరికొన్ని దేశాల్లో కుటుంబాల ఆర్థిక స్తోమత సరిగా లేక, చదువుకునే అవకాశాలు మృగ్యమైపోతున్నాయి. బాలకార్మికులుగా, వీధిబాలల్లా మిగిలిపోతున్నారు. ఒకవైపు ఇలాంటి పరిస్థితులు తాండవిస్తుంటే మరొకవైపు నాణ్యత లేని విద్యవలన ఉద్యోగావకాశాలు సన్నగిల్లుతున్నాయి. నైపుణ్యం లోపించిన చదువులవలన ప్రపంచ ప్రగతి సాధ్యం కాదు. ఉత్తమ ప్రమాణాలు నెలకొల్పడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకంఉపాధ్యాయులు అంకితభావంతో కృషిచేసి, విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దాలి. విద్య ప్రాధాన్యతను పెంచే విధంగా సంస్కరణలు రావాలి. నిజమైన విద్యకోసం పాటుపడాలి. సాంకేతిక రంగాన్ని చెడిపోవడానికే వినియోగించుకునే ధోరణిలో మార్పురావాలి. వాస్తవ ప్రపంచానికి దూరంగా, రంగుల లోకంలో విహరిస్తూ పెనుభారంగా తయారైన యువత చాలా ప్రమాదకరం. ఊహల్లో తేలియాడే ప్రపంచానికై ఉగ్రూతలూగుతున్న యువతను సంస్కరించాలి. తల్లిదండ్రుల దృక్పథంలో కూడా మార్పు రావాలి. తల్లిదండ్రులు ఒక స్థాయి వరకు తమ పిల్లలను తమ వద్దే పెరిగేటట్టు చూడాలి. బాహ్య ప్రపంచంలోని అనైతిక ధోరణులవలన కలిగే పర్యవసానాల గురించి తెలియచెప్పాలి. ఉపాధ్యాయులు కూడా తమ వృత్తి పట్ల అంకితభావం ప్రదర్శించాలి. భావితరాలను మేధాశక్తి సుసంపన్నులు తయారు చేయడంలో వారిపట్ల గురుతరమైన బాధ్యత ఉంది. ఉపాధ్యాయుల ఆలోచనల్లోనే నిజమైన దేశనిర్మాణం ఆధారపడి ఉంది. విద్య అనేది అత్యంత శక్తివంతమైన ఆయుధం. విద్య ద్వారా సాధించలేనిదంటూ ఏదీ లేదు. అలాంటి నాణ్యమైన విద్య దేశంలో ప్రతీ ఒక్కరికీ అందాలి. సక్రమమైన విద్యవలన విద్యావంతులు విభిన్నరంగాల్లో తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించి దేశాభివృద్ధిని శిఖరాగ్ర భాగంలో నిలబెట్టగలరు. ప్రపంచగతిని మార్చగలరు. మనిషి మానసిక ఎదుగుదలకు, వ్యక్తిత్వ వికాసానికి విద్య అవసరం. విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు రావాలి. విద్యార్థులను అన్నిరంగాల్లో నిష్ణాతులుగా తీర్చిదిద్దాలి. అప్పుడే మనం ఆశించిన నిజమైన దేశాభివృద్ధి, ప్రపంచాభివృద్ధి సాధ్యపడుతుంది. విద్యార్థులంతా చక్కని విద్యాసాధనతో విలువలతో కూడిన నవప్రపంచాన్ని సృష్టించాలి. వర్తమాన సమాజం తప్పటడుగులేస్తున్నది. తప్పటడుగుల దశలో పిల్లలను సరిదిద్దకపోవడమే ఇందుకు కారణం. విద్యార్థులు ఉత్తమ పౌరులుగా రాణించాలంటే వారిలో విలువలను పెంపొందించాలి. 'సంపాదన కోసమే చదువు' అనే భ్రమను తొలగించాలి. ఆహ్లాదకరమైన కుటుంబ వాతావరణంలో పిల్లలు పెరగాలి. కుటుంబ వాతావరణం సరిగా లేకపోతే బాలల భవితవ్యం ఆగమ్యగోచరమవుతుందన్న సత్యం గ్రహించాలి.

# జాతీయ పతాక రూపకర్త



భారతీయులు సగర్వంగా, సగౌరవంగా తలెత్తి వందనం చేసే, భారత సార్వభౌమాధికారానికి ప్రతీక అయిన త్రివర్ణ పతాక రూపకర్త పింగళి వెంకయ్య. స్వాతంత్ర్య సమరయోధునిగా, వ్యవసాయ, భూగర్భ ఖనిజ శాస్త్రవేత్తగా, జపనీస్ భాషా బోధకునిగా, చిత్రకారునిగా, వివిధ దేశాల పర్యాటకునిగా, బహుముఖ ప్రజ్ఞ కలిగిన వెంకయ్యను భారతీయులంతా గుర్తు చేసుకోవాల్సిన సందర్భం అనివార్యం. 1878 ఆగస్టు 2న కృష్ణాజిల్లా పెద్ద కళ్ళేపల్లెలో, జన్మించిన వెంకయ్య, భట్లపెనుమర్రిలో విద్యాభ్యాసం ముగించుకొని, తన 19 వ ఏట ముంబై వెళ్లి సైన్యంలో చేరారు.మద్రాసులో ప్లేగు ఇనస్పెక్టరు శిక్షణ పూర్తి చేసి, కొంతకాలం బళ్లారిలో ప్లేగ్ ఇనస్పెక్టరుగా పనిచేసారు. అతని జ్ఞాన దాహం అంతులేనికి. శ్రీలంక వెళ్ళి కొలంబోలోని సిటీ కాలేజీలో పొలిటికల్ ఎకనమిక్స్ ప్రత్యేక విషయంగా చదివి కేంబ్రిడ్జ్ సీనియర్ పరీక్షలో ఉత్తీర్ణుడయ్యారు. కొంతకాలం రైల్వేలో గార్డుగా పనిచేసాడు. ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి లాహోర్ లోని డి.ఎ.వి. కాలేజీలో చేరి, సంస్కృతం, ఉర్దూ, జపాన్ భాషల్లో మంచి పాండిత్యం సంపాదించారు. జపాన్ భాషలో అనర్గళంగా మాట్లాడే వెంకయ్య గారిని "జపాన్ వెంకయ్య" అని పిలిచేవారు. 1899 - 1902 మధ్య డచ్ సైన్యానికి వ్యతిరేకంగా, దక్షిణాఫ్రికాలో బోయర్ యుద్ధంలో పాల్గొన్నారు. అక్కడే ఆయనకు స్వాతంత్రోద్యమ నిర్దేశకులు, భావిభారత జాతిపిత మహాత్మా గాంధీతో పరిచయం ఏర్పడింది. దక్షిణాఫ్రికాలో ఉండగా మహాత్మా గాంధీని కలిశారు. గాంధీతో వెంకయ్యకు ఏర్పడిన ఈ సాన్నిహిత్యం అర్ధశతాబ్దం పాటు నిలిచింది. భూగర్భ ఖనిజ శాస్త్రవేత్తగా మైకా, వజ్రాలపై ఆయన విస్తృత పరిశోధనలు జరిపారు. స్వదేశం వస్తూ అరేబియా, ఆఫ్ఘనిస్థాన్ లు చూచి వచ్చారు. గాంధీజీ పరిచయం అయిన నాటి నుండి జాతీయ జెండా ఎలా ఉండాలనే సమస్యనే తన అభిమాన విషయంగా పెట్టుకొని, దాని గురించి దేశంలో ప్రచారం ప్రారంభించారు. 1913 నుండి ప్రతి కాంగ్రెస్ సమావేశానికి హాజరై, నాయకులందరితోనూ జాతీయ పతాక రూపకల్పన గురించి చర్చలు జరిపారి.

1916లో "భారత దేశానికి ఒక జాతీయ పతాకం" అనే ఆంగ్ల గ్రంథాన్ని రచించారు. 1916 లో "నీడ్ ఫర్ నేషనల్ ఫ్లాగ్" పేరున 30 నమూనాలతో జాతీయ పుస్తక రచన గావించారు. ఈ గ్రంథానికి అప్పటి వైస్రాయ్ కార్యనిర్వాహక సభ్యుడైన కేంద్రమంత్రి సర్ బి.ఎన్.శర్మ ఉత్తేజకరమైన పీఠిక రాశారు.1916లో లక్నోలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో వెంకయ్య తయారు చేసిన జాతీయ జెండానే ఎగుర వేశారు. 1919లో జలంధర్ వాస్తవ్యులైన "లాలా హన్స్ రాజ్" మన జాతీయ పతాకంపై రాట్నం చిహ్నముంటే బాగుంటుందని సూచించగా గాంధీజీ దాన్ని అంగీకరించారు. 1921లో అఖిల భారత కాంగ్రెస్ సమావేశాలు బెజవాడలో జరిగాయి. గాంధీజీ వెంకయ్యను ఆ సమావేశానికి పిలిపించి కాషాయం, ఆకుపచ్చ రంగులు కలిగి, మధ్య రాట్నంగల ఒక జెండాను చిత్రించమని కోరారు. మహాత్ముడు సూచించిన ప్రకారంగానే, ఒక జెండాను సమకూర్చాడు వెంకయ్య. అనంతరం వచ్చిన ఆలోచనల మేరకు, సత్యం, అహింసలకు ప్రత్యక్ష నిదర్శనమైన, తెలుపు రంగు కూడా ఉండాలని గాంధీజీ అభిప్రాయ పడగా, వెంకయ్య ఆ జెండాలో అదనంగా తెలుపు రంగును చేర్చి, నేటి త్రివర్ణ పతాకాన్ని దేశానికి ప్రసాదించారు. "మదత పెడితే పిడికెడే కానీ, కోటానుకోట్ల భారతీయుల ప్రియ వస్త్రం"గా "గాంధీజీ"చే, వెంకయ్య రూపకల్పన చేసిన జాతీయ పతాకం ప్రశంసా పాత్రమైంది. 1947, జూలై 22 వ తేదీన భారత రాజ్యాంగ సభలో నెహ్రూ జాతీయ జెండా గురించి ఒక తీర్మానం చేస్తూ, మునుపటి త్రివర్ణ జెండాలోని రాట్నాన్ని తీసేసి, దాని స్థానంలో అశోకుని ధర్మచక్రాన్ని చిహ్నంగా ఇమిడ్చారు. చిహ్నం మార్పు తప్పితే పింగళి వెంకయ్య రూపొందించిన జెండాకు నేటి జెండాకు తేడా ఏమీ లేదు. అశోకుని ధర్మచక్రం మన పూర్వ సంస్కృతికి సంకేతం. పింగళి వెంకయ్య 1906 నుంచి 1922 వరకు భారత జాతీయోద్యమం లోని వివిధ ఘట్టాలలో పాల్గొన్నారు. వందేమాతరం, హోమ్‌రూల్ ఉద్యమం, ఆంధ్రోద్యమంలాంటి ప్రసిద్ధ ఉద్యమాలలో ప్రధాన పాత్రధారిగా ఉన్నారు. భారతదేశానికి తిరిగి వచ్చిన తర్వాత ఆయన బెంగుళూరు, మద్రాసు లలో "రైల్వే గార్డు"గా పనిచేశారు. ఆ తరువాత కొంత కాలము బళ్లారిలో "ప్లేగు అధికారి"గా ప్రభుత్వ ఉద్యోగము చేశారు. వెంకయ్యలో ఉన్న దేశభక్తి ఆయనను ఎంతో కాలము ఉద్యోగము చేయనివ్వలేదు. 1906 నుండి 1922 వరకు జాతీయోద్యమాలతో పాటు మునగాల పరగణా నడిగూడెంలో జమీందారు రాజా బహదూర్ నాయని రంగారావు కోరిక మేరకు, నడిగూడెంలో నివాసముండి, పత్తి మొక్కలలోని మేలు రకముల పరిశోధనలో వినియోగించారు. నడిగూడెంలో వ్యవసాయ క్షేత్రాన్ని నిర్మించాడు. ఈ పరిశోధనలలో "కంబోడియా పత్తి" అను ఒక ప్రత్యేక రకమైన పత్తి మీద విశేష కృషి చేశారు. ఆయన కృషిని ఆనాటి బ్రిటీషు ప్రభుత్వముకూడా గుర్తించడముతో ఆయనకు "పత్తి వెంకయ్య" అని పేరు వచ్చింది. తరువాత నెల్లూరు చేరి, 1924 నుండి 1944 వరకు అక్కడే ఉంటూ మైకా (అభ్రకం) గురించి పరిశోధన చేశారు. వజ్రకరూరు, హంపిలలో ఖనిజాలు, వజ్రాలు గురించి విశేషంగా పరిశోధనలు జరిపి ప్రపంచానికి తెలియని వజ్రపు తల్లిరాయి అనే గ్రంథం రాసి 1955లో దాన్ని ప్రచురించారు. దేశానికి స్వాతంత్ర్యం లభించిన తరువాత ప్రభుత్వం వెంకయ్యను ఖనిజ పరిశోధక శాఖ సలహాదారుగా నియమించింది. ఆ పదవిలో ఆయన 1960 వరకు పనిచేసారు. అయితే వెంకయ్య జీవిత చరమాంకం దయనీయ స్థితిలో ముగిసింది.1960 లో భారత ప్రభుత్వం భూగర్భ ఖనిజాలు సంస్థ సలహాదారునిగా వెంకయ్యకు ఇచ్చే గౌరవ వేతనాన్ని సైతం నిలిపి వేసింది. వృద్ధాప్యంలో ఆర్థిక బాధలు ఆయనను చుట్టు ముట్టాయి. మిలటరీలో పని చేసినందుకు విజయవాడ చిట్టినగరులో ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో, ఆయన గుడిసె వేసుకొని దారిద్ర్య జీవితాన్ని గడపవలసి వచ్చింది. జీవితాంతం దేశం కొరకు, స్వాతంత్ర్యం కొరకు పోరాడిన వెంకయ్య చివరి రోజుల్లో తిండికి కూడా మొహం వాచి, నానా అగచాట్లు పడినట్లు ' త్రివేణి ' సంపాదకులు డా. భావరాజు నరసింహారావు పేర్కొన్నారు. అంతిమదశలో విజయవాడలో డా. కె.ఎల్.రావు, డా.టి.వి.ఎస్.చలపతిరావు, కాట్రగడ్డ శ్రీనివాసరావు మున్నగు పెద్దలు 1963 జనవరి 15న వెంకయ్యను సత్కరించి, కొంత నిధిని అందించారు. కన్నుమూసే ముందు ఆయన చివరి కోరికను వెల్లడిస్తూ " నా అంత్య దశ సమీపించింది. నేను చనిపోయిన తర్వాత త్రివర్ణ పతాకాన్ని నా భౌతిక కాయంపై కప్పండి. శ్మశానానికి చేరిన తర్వాత ఆ పతాకం తీసి అక్కడ ఉన్న రావి చెట్టుకు కట్టండి. ఇది నా తుది కోరిక " అన్నారు. ఆత్మాభిమానానికి మారుపేరైన వెంకయ్య, కడు పేదరికాన్ని అనుభవిస్తూ, 1963 జూలై 4న విజయవాడలో తుది శ్వాస వదిలారు. 1964 లో జూలైలో నాటి ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి, వెంకయ్య చిత్రపటాన్ని ఆవిష్కరించినా, విజయవాడ గాంధీ హాల్ నందు విగ్రహావిష్కరణ జరిగినా, భారతీయులు ఆచంద్ర తారార్కం గుర్తుంచు కోవలసిన పింగళి వెంకయ్యకు... రావలసిన గౌరవం రాకపోవడం నిజంగా బాధాకరం. గత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైదరాబాదులో ట్యాంక్ బండ్ పై ఆయన కాంస్య విగ్రహాన్ని ప్రతిష్ఠింపజేసి ఆయన దర్శన భాగ్యం ప్రజలకు లభింపజేసి, కొంతలో కొంతైనా ప్రజలకు గుర్తుండేలా చేసింది.

## రాంచందర్ రావు నేతృత్వం

# బిజెపికు ఆశాజనకం

తెలంగాణ రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్న వేళ, భారతీయ జనతా పార్టీకి తగిన పునర్నిర్మాణం అత్యవసరమై ఉంది. బహుముఖ సమస్యలు, లోపాలు, విభేదాల మధ్య బీజేపీకి స్థిరతనిచ్చే నాయకత్వం కోసం అన్వేషణ కొనసాగింది. అటువంటి సమయంలో పార్టీకి నూతన అధ్యక్షుడిగా న్యాయవాది, రాజకీయ విశ్లేషకుడు, ఉద్యమ నేత ఎన్. రాంచందర్ రావు బాధ్యతలు చేపట్టడం ఒక ఆశాజనక పరిణామం. పౌరహక్కుల పరిరక్షణకు తన వృత్తి జీవితాన్ని అంకితం చేసిన ఆయన, ఇప్పుడు పార్టీ హక్కులను రక్షిస్తూ, క్యాడర్ చైతన్యాన్ని మేల్కొలిపే మార్గదర్శిగా మారే అవకాశముంది. రాంచందర్ రావు రాజకీయాల్లో నిబద్ధత, న్యాయబద్ధత, సంయమనం అనే మూల విలువలతో కొనసాగుతున్న నాయకుడు. ఆయన వృత్తి జీవితంలో న్యాయస్థానం వేదికగా న్యాయ పోరాటాలు చేసిన తీరు, ప్రజా సమస్యలపై తనదైన శైలిలో ప్రశ్నించిన తీరు, శాసన మండలిలో వాదనల్లో నిరూపించిన నైపుణ్యం... ఇవన్నీ ఆయన సామర్థ్యానికి నిదర్శనాలు. ఎలాంటి ప్రచారాలకీ, పదవులకీ గురి కాకుండా, స్వయంగా ఓ వృత్తిపరమైన, సేవా పూరితమైన వ్యాపకం ద్వారా రాజకీయ వేదికపైకి వచ్చిన ఆయనకి కలిగిన విశ్వసనీయత బీజేపీకి కొత్త శక్తిని సమకూర్చే అవకాశం ఉంది. రాష్ట్ర బీజేపీలో ముడిపడి ఉన్న వర్గీయ పోరాటాల నివారణ రాంచందర్ రావు ముందున్న తొలి సవాల్. పార్టీ కేంద్రానికి అత్యంత సన్నిహితంగా ఉన్న నేతల వర్గం, స్థానికంగా ప్రజల్లో మద్దతు గడించిన నేతల వర్గం మధ్య నెలకొన్న విభేదాలను సమర్థంగా సమతుల్యం చేయగల నేతగా ఆయనపై అంచనాలు ఏర్పడుతున్నాయి. ఎందుకంటే ఆయన ఎలాంటి వర్గానికీ వీరాభిమానిగా కాదు, బీజేపీ వ్యవస్థానికే శ్రద్ధగల వాడిగా గుర్తింపు పొందారు. ఎవరి అభిప్రాయాన్నయినా వినగల ఓర్పు, ఒత్తిళ్ల లోను సంయమనం పాటించే చిత్తశుద్ధి ఆయన ప్రత్యేకత. ఈ లక్షణాలు వర్గ పోరును పరిష్కరించడంలో ఆయన్ని దృఢమైన మధ్యవర్తిగా నిలబెట్ట గలవు.

గత ఎన్నికల్లో ఆశించిన స్థాయిలో టికెట్లు లభించక, ప్రచారంలో ప్రాధాన్యత రాకపోయిన నాయకులు, కార్యకర్తలు - వీరిలో ఏర్పడిన అసంతృప్తిని పరిష్కరించాల్సిన బాధ్యత కొత్త నాయకత్వంపై ఉంది. రాంచందర్ రావు వీరిని కలిసే దశలో నేరుగా స్పందించే వ్యక్తి. ఆయనకు బాధితుల బాధను అర్థం చేసుకునే సామర్థ్యమే కాదు, సంస్థాగత పరిష్కారాలను క్రమబద్ధంగా అమలు చేసే పరిపక్వత కూడా ఉంది. అందువల్ల అసంతృప్తులను మాటలతో కాదు, చర్యలతో చల్లార్చగల నేతగా ఆయన నుంచి పార్టీ కార్యకర్తలు ఆశలు పెట్టుకున్నారు. తెలంగాణ బీజేపీలో పెద్ద సమస్యగా మారిన అంశం క్యాడర్ నిరాసక్తత. కార్యకర్తలు అనిశ్చిత స్థితిలో ఉండడం, విభిన్న వర్గాలకు దూరంగా మారడం, ఆధునిక ప్రచార పద్ధతులకు లోబడిన కొందరు నాయకుల చేతుల్లో పార్టీ పరిమిత మవడం వల్ల గ్రాస్ రూట్ స్థాయిలో అసంతృప్తి తలెత్తింది. రాంచందర్ రావు నియోజకవర్గ స్థాయిలో శిక్షణా కార్యక్రమాలు, బూత్ స్థాయిలో తిరిగి పనిచేసే స్వచ్ఛత కలిగిన గుణాత్మక కార్యాచరణను రూపొందించే సామర్థ్యం కలిగిన నేత. ఆయన వ్యక్తిగత జీవితంలో ఉండే క్రమశిక్షణను పార్టీలోకి చేర్చి, ఒక చక్కటి చైతన్యాన్ని నింపగలరన్న విశ్వాసం కార్యకర్తల్లో ఉంది. కొత్తగా పార్టీలోకి వచ్చిన నేతలు - ముఖ్యంగా ఇతర పార్టీల నుంచి చేరిన వారితో సామరస్యం నెలకొల్పడమన్నదీ ఓ సవాల్. పాతవారిని నిర్లక్ష్యం చేయకుండా, కొత్తవారిని ఆసక్తితో కలుపుకుంటూ... ఈ రెండు వర్గాల మధ్య సంభాషణకు వేదికగా ఉండగల నాయకుడు రాంచందర్ రావు. ఆయన మాట్లాడే తీరులో పొలిటికల్ శబ్దం కన్నా, సామరస్యాన్ని సూచించే సున్నిత భాష ఉంటుంది. అలాంటి చతురత రాజకీయాల్లో కొద్దిమందికే సాధ్యం. తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై అసంతృప్తిగా ఉన్నప్పటికీ, బీజేపీ ప్రత్యామ్నాయ శక్తిగా నిలబడలేక. పోవడంలో ప్రధాన కారణం - రాజకీయ దూకుడు లేకపోవడమే. ఈ స్థితిని మారుస్తూ, నిరుద్యోగం, విద్యా, వ్యవసాయ సమస్యలపై బలమైన ఉద్యమాలు ఏర్పాటు చేయాల్సిన బాధ్యత రాంచందర్ రావుపైనే ఉంది. ఆయన గతంలో న్యాయ వేదికలపై చేసిన ఉద్యమాలు, ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఉద్యమంలో పాల్గొన్న తీరు ఇప్పుడు బీజేపీ ఉద్యమాల్లో ప్రత్యక్షించాల్సిన మార్గాన్ని సూచిస్తాయి. రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా పార్టీకి ఇప్పుడే వ్యూహాత్మక ప్రణాళిక అవసరం. బూత్ కమిటీల పునర్వ్యవస్థీకరణ, సోషల్ మీడియా ప్రచార వ్యూహాలు, సామాజిక వర్గాల తత్వాల అర్థం, వాటిపై అవగాహన కలిగిన ప్రణాళికలు... ఇవన్నీ రాంచందర్ రావు వంటి పరిణతితో కూడిన నాయకుడి చేతిలో రూపొందితేనే విజయవంత మవుతాయి. రాంచందర్ రావు న్యాయవాది కాబట్టి, విశ్లేషణాత్మకంగా ఆలోచించే శైలి ఆయన రాజకీయ నిర్ణయాలకు కూడ అన్వయించ గలదు.

పోటీదారుల గౌరవాన్ని నిలుపుతూ, వారిని సమర్థవంతంగా ఉపయోగించుకునే విధానాన్ని అమలు చేయగల నాయకుడిగా రాంచందర్ రావు వ్యవహరించ గలరన్న నమ్మకం ఉంది. పార్టీలో పోటీ తత్వాన్ని అంతరంగిక విభేదంగా కాక, బలంగా మార్చే శక్తిని ఆయన దృక్పథం కలిగించి చూపగలదు. ఎవరి వైపు మొగ్గు చూపక, పార్టీ ప్రయోజనాలకే పెద్దపీట వేసే నైతిక స్థైర్యం ఆయన వ్యక్తిత్వాన్ని ప్రత్యేకంగా నిలబెడుతుంది.రాంచందర్ రావు కు గల ప్లస్ పాయింట్స్...ఆయన తక్కువ గొడవలతో, ఎక్కువ ప్రభావాన్ని చూపగల నాయకుడు. వాదనకు పదును, వ్యవహారానికి సంయమనం కలగలిపిన నాయకుడు. వర్గీయ సర్దుబాట్లకు అనువైన వ్యక్తిత్వం. న్యాయవాది శైలి ద్వారా వ్యవస్థాపిత రాజకీయం.ఢిల్లీ మద్దతుతో పాటు, రాష్ట్ర క్యాడర్‌కు అవగాహన ఉన్న వ్యక్తి. దూకుడు రాజకీయం కాకుండా, దృఢమైన వ్యవస్థాపక దిశలో పార్టీని నడిపించే శక్తి. ఇవన్నీ సమీక్షిస్తే, బీజేపీకి రాంచందర్ రావు నాయకత్వం ఒక వ్యూహాత్మక వనరుగా మారవచ్చునన్న అంచనాలు కొట్టిపారేయ లేనివి. పార్టీకి నూతన దిశ, క్యాడర్‌కి ప్రేరణ, ప్రజల్లో విశ్వాసం, రాజకీయ ప్రత్యామ్నాయంగా నిలవగల సామర్థ్యం - ఈ నాలుగు అంశాల సమ్మిళితి ఈ నాయకుడిలో కనిపిస్తుంది. ఈ సందర్భంగా బీజేపీ తన గమనాన్ని క్రమబద్ధత, క్రమశిక్షణ, ప్రజాసమస్యల పట్ల స్పందనలతో నింపుకుని ముందుకు నడిచే అవకాశాన్ని చేజార్చు కోకూడదు. నాయకత్వ మార్పు అపహాస్యం కాకూడదు. రాంచందర్ రావుతో ఆ అవకాశం ఇప్పుడు బీజేపీ ముందుంది. ఆ అవకాశాన్ని ఎంతవరకు వినియోగించు కుంటుందో? ఏ మేరకు సఫలీకృతం అవుతుందో! వేచి చూడాలి.

# లేబర్ కోడ్స్ రద్దు కొరకు దేశవ్యాప్తంగా జులై 9న సమ్మె

శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ యూనివర్సిటీలో కరపత్రాల ఆవిష్కరణ...

**జూలై 3 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** మనదేశంలోని పెట్టుబడిదారు ప్రయోజనాల కోసం కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ తీసుకొచ్చింది వీటిని రద్దు చేయాలని కోరుతూ ఏపీ స్టేట్ గవర్నమెంట్ కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ, ఆప్కాస్ సంస్థల ఆధ్వర్యంలో ఎస్వీ యూనివర్సిటీ లో కరపత్రం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సరళీకరణ విధానాలకు వ్యతిరేకంగా జరిగిన 22 సమ్మెల్లో ఈ సమ్మె వ్యత్యాసం ఉంది 16 డిమాండ్లు ఉన్న అన్నిట్లోనూ లేబర్ కోడ్స్ అడ్డుకోవడమే ప్రధానమైన అంశం లేబర్ కోడ్స్ అమలులోకి వస్తే చట్టాలు వర్తించే కార్మికులు, చట్టాలు వర్తించని కార్మికులు అందరూ కూడా బానిసత్వంలోకి నెట్టబడతారు. పని ప్రదేశంలో కార్మికులకు రక్షణ ఆరోగ్య భద్రత పనిగంటలు వారాంతపు సెలవులు లీవులు తదితర హక్కులను కోల్పోతారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వేచ్ఛనిచ్చే లేబర్ కోర్టులో రద్దు కావాలి కొత్తగా ఫ్యాక్టరీల్లో తామనుకున్నంత కాలం కార్మిక చట్టాల అమలుకాకుండా నిర్దేశించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి వస్తుంది కార్మిక హక్కులపై దాడి ఇది గొడ్డలి పెట్టు లాంటిది. కాబట్టి కార్మిక సమస్యలను పరిష్కారం దిశగా ప్రభుత్వాలు పూనుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం. రాష్ట్రంలో దేశంలో కాంటాక్ట్ కార్మికుల సమస్యలు తీవ్రంగా ఉన్నాయి చట్ట ప్రకారం పర్మినెంట్ కార్మికులు చేసే పనిని కాంటాక్ట్ కార్మికులు చేస్తే వారికి పర్మినెంట్ కార్మికుల వేతనాలు అలవెన్సులు బెనిఫిట్ లు ఇవ్వాలి. సుప్రీంకోర్టు కూడా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పునిచ్చింది కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు జరపడం లేదు కాబట్టి కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి పెర్మనెంట్ చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తుంది. ఈ కరపత్రం ఆవిష్కరణలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్. జయచంద్ర, అప్కాస్ యూనియన్ రాష్ట్ర



అధ్యక్షుడు జి. చిన్నబాబు, ఏపీ స్టేట్ గవర్నమెంట్ కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ గండికోట నాగవెంకటేష్ శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ వర్క్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రాజేంద్ర, కార్యదర్శి మురగయ్య, కోశాధికారి గణేష్, కమిటీ సభ్యులు రవి తదితరులు పాల్గొన్నారు..

# శ్రామికులకు వేతనం 300 రూపాయలు గిట్టుబాటు అయ్యేటట్లు పనులు చేయించాలి

పథక సంచాలకులు సి.విశ్రీనివాస ప్రసాద్.

**జూలై 3 , తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని పల్లమాల పంచాయతీ లోని చెరువు లో జరుగుతున్న పూడిక తీత, కట్ట బలోపేతం పనులను పరిశీలించి, ఉపాధి హామీ శ్రామికులతో పథక సంచాలకులు మాట్లాడుతూ 10 మంది శ్రామికులు ఒక గ్రూప్ గా ఏర్పడి 3గురు శ్రామికులు గడ్డపార పని,3గురు శ్రామికులు పార తో బుట్ట గిన్నెలు కు మట్టి పోస్తూ, 4గురు శ్రామికులు బుట్ట గిన్నెలులో మట్టి ని మోస్తూ రోజూ వారి కొలతలు ప్రకారం పని చేసి 300 రూపాయలు రోజువారీ వేతనం పొందుతూ, వారానికి 1800 రూపాయలు, 100 రోజులు కి 30000 వేల రూపాయలు ఒక ఆర్థిక సంవత్సరం లో వేతనం లూ పొంది కుటుంబం ఆర్థిక స్థితి గతులు మెరుగు పరచుకోవాలని పథక సంచాలకులు సి.విశ్రీనివాస ప్రసాద్ తెలియజేసారు. అనంతరం ఆది లక్ష్మమ్మ ఇంటి వద్ద వర్మీ కంపోస్ట్ పిట్ ను పరిశీలించి, ప్రతీ ఇంటి వద్ద వర్మీ కంపోస్ట్ పిట్ లూ త్రవ్వుకోవాలని తెలియజేసారు. రైతుల పొలాల్లో ఫారం పాండ్ లూ త్రవ్వ కోవాలి అదేవిధంగా రైతులు బోర్లూ, బావులలో నీరు పుష్కలంగా ఉండుటకు రైతుల పొలాల్లో ఫారం ఫాండ్ లూ తవ్వి వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించాలని పథక సంచాలకులు సి.విశ్రీనివాస ప్రసాద్ పిలుపునిచ్చారు. రైతులకు ఇస్తున్న పళ్ళ, పూల తోటల వివరాలు నిమ్మ చెట్లు, జీడి మామిడి, మామిడి,



బత్తాయి,, నాటు జామ తైవాన్ జామ,సపోటా కొబ్బరి,సీతాఫలం,దానిమ్మ జామున్ నేరేడు, చింత, ఆపిల్ బేర్, డ్రాగన్ ఫ్రూట్, గులాబీ రోజా పూల చెట్లు,మల్లెలు మునగ తోట వంటి పండ్ల, పూల తోటలను ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు పెంపకం చేపడితే సస్య రక్షణ కు, అంతర పంటల పెంపకం నకు, ఎరువులు ఖర్చు, సాగు ఖర్చు, వాచ్ అండ్ వార్డ్, మెటీరియల్ బిల్లులు క్రింద మూడు సంవత్సరాలూ పాటు ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు పెంపకం చేపట్టినందుకు ఆర్థిక ప్రయోజనం లూ కలిపించడం జరుగుతుంది, కావున రైతులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవలసినదిగా పథక సంచాలకులు సి.విశ్రీనివాస ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ శ్రీమతి యం. వెంకటరత్నమ్మ, పల్లమాల పంచాయతీ సెక్రటరీ జె. జలశ్రీ, అధనపు కార్యక్రమాధికారి అవిలాల దేవరి, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ శ్రీ భానుశేఖర్, టెక్నికల్ అసిస్టెంట్ మధుసూదన్, ఫీల్డ్ అసిస్టెంట్ పి. భారతి,రవి, ఉపాధి హామీ శ్రామికులు తదితరులు పాల్గొన్నారు.

# యూత్ ఫర్ సోషియల్ ఇంపాక్ట్" పై విద్యార్థులకు అవగాహన కల్పించిన ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మయ్య

**గుంతకల్లు జూలై 3 (ప్రజా జ్యోతి):** డిగ్రీ విద్యార్థుల్లో వ్యాపారం నైపుణ్యాలను మరియు సృజనాత్మక శక్తిని వృద్ధి చేయడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం యుఎస్ఎఫ్తో మరియు రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ తో కలసి యూత్ ఫర్ సోషల్ ఇంఫాక్ట్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించిందని ఎస్కేపి గవర్నమెంట్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.లక్ష్మయ్య అన్నారు.ఈ సందర్భంగా జరిగిన అవగాహన సదస్సులో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థి దశనుంచే వారిలో దాగివున్న వ్యాపార నైపుణ్యా ల వెలికి తీస్తే వ్యాపారవేత్తలు గా రాణిస్తారని రాష్ట్రంలో లక్షలాది మంది విద్యార్థులకు ఆన్లైన్లో వ్యాపార వాణిజ్య అంశాలకు సంబంధించి శిక్షణ ఇవ్వడం ఈ పథకం యొక్క లక్ష్యం అని అన్నారు.రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ పోర్టల్ ద్వారా నలుగురు విద్యార్థులు ఒక టీం గా ఏర్పడి వై ఎఫ్ ఎస్ ఐ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ




కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శర్మ మరియు యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ కోఆర్డినేటర్లు జాకీర్ హుస్సేన్,శివకుమార్, ఆర్ట్స్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి గోపి నాయక్,అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నగరేశ్వర కాలనీ ప్రధాన రహదారి నిర్మించండి.






సిపిఎం.

**పోడూరు / పెనుగొండ, జులై 3,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**నగరేశ్వర స్వామి కాలనికి ప్రధాన దారి నిర్మించాలని సిపిఎం డిమాండ్ చేసింది.నగరేశ్వర స్వామి కాలనీ (బీడు)సుమారు 400 కుటుంబాలు నివసిస్తున్న రాకపోకలకు రోడ్డు చాలా అధ్వానంగా ఉందని కాలనీ ప్రజలు ఆందోళన నిర్వహించారు. గురువారం కాలనీలో పర్యటించిన సిపిఎం పార్టీ పెనుగొండ మండల కార్యదర్శి షేక్ పాదుషా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కాలనీ ప్రధాన రహదారి నిర్మించాలని పలుసార్లు ప్రజలు విన్నవించిన పట్టించకపోవడం దారుణం అన్నారు. పంచాయతీ నిధులు, కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల నిధులు, ఎమ్మెల్యే నిధులతో రహదారులు, వీధిలైట్లు, త్రాగునీరు, డ్రైనేజీలు నిర్మాణం చేయవలసి ఉండగా గ్రామపంచాయతీ పట్టించుకోవడం దుర్మార్గమని అన్నారు. రాత్రి సమయంలో వీధిలైట్లు లేక ప్రజలు గోతుల్లో పడి ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో నిర్మించిన అంతర్గత రోడ్లు నాసిరకంగా ఉన్నాయని, రెండు రోడ్లు పగుళ్లు తీసాయని, డ్రైనేజీలు నిర్మాణం చేపట్టిన తర్వాత గ్రావెల్ వేసి పూడ్చలేదని, డ్రైనేజీల్లో వర్షపు నిల్వ ఉండి దోమలు పెరుగుతున్నాయని, మురుగు నీరు పారుదలకు అవసరమైన తూరలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కాలనీలో త్రాగునీరు నాణ్యత లేదని ప్రజలు భూమిలో సున్నం కలసిన నీరే త్రాగునీరుగా ఉపయోగిస్తున్నారని అన్నారు. పై సమస్యలు అధికారులు పట్టించుకుని సకాలంలో పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకుడు ఎస్ వెంకటేశ్వరరావు కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ప్రేమ స్కూల్ నందు తాగునీటి మరియు ఇతర సమస్యలను పరిష్కరించాలని అసిస్టెంట్ కమిషనర్ కు వినతి



**గుంతకల్లు జులై 3 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు గుమ్మనూరు నారాయణస్వామి ఆదేశాలు మేరకు గుంతకల్లు పట్టణం 14 వార్డు నందు మరియు ధోనిముక్కల ఏరియా నందు ఇందిరమ్మ హౌసింగ్ కాలనిలో ఉన్న ఎన్టీఆర్ ప్రైమరీ స్కూల్ నందు తాగునీటి సమస్య మరియు బాత్రూమ్ లీకేజీ మరియు చెత్తబుట్ల సమస్యలు పరిష్కరించాలని అసిస్టెంట్ కమిషనర్ కి 14వా వార్డ్ ఇంచార్జ్ అశోక్ కుమార్ మరియు విద్య కమిటీ చైర్మన్ బాబు ప్రవీణ్ కుమార్ వినతి పత్రం ఇచ్చారు.

## నూతన రహదారి నిర్మాణానికి ఎమ్మెల్యే నాయకర్ శంకుస్థాపన.



**నర్సాపురం జులై 3 ప్రజాజ్యోతి న్యూస్ :** నరసాపురం మండలం రుస్తుంబాద గ్రామంలో రూ.30 లక్షల నిధులతో చేపడుతున్న రహదారి పనులకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రహదారులకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు.ప్రభుత్వానికి సంక్షేమం,అభివృద్ధి రెండు కళ్ళు లాంటివన్నారు.సీఎం చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమాన్ని సమపాళ్లలో ముందుకు తీసుకెళ్లి రాష్ట్రాన్ని ఆదర్శ రాష్ట్రంగా అభివృద్ధి చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బందెల భారతి రవీంద్ర,మైలబత్తుల సోనీ, ఆకన చంద్రశేఖర్, బందెల రవీంద్ర, వలవల నాని, నిప్పులేటి తారక రామారావు, కొండేటి సత్యనారాయణ, పులి భుజంగరావు, యడ్లపల్లి కాశి,అన్నపూర్ణ,తాతాజీ,ఇంటి మురళి ,వట్టిప్రోలు, సతిష్ యడ్లపల్లి బుజ్జి,కాకుముళ్ళ బాబి, మండా శీను, డోల్లా జగన్, గాది రవి, బెల్లంకొండ రాంబాబు,గణపతిరాజు,కె ఎస్ ఆర్ ,అంజి బాబు,యడ్లపల్లి వెంకన్న, పులి శ్రీరాములు , కుమారస్వామి,నవరత్నం,సుందర్ బాబు,పంచాయతీ డిఈ,ఏ యి పంచాయతీ సెక్రెటరీ,సచివాలయం సిబ్బంది వార్డ్ మెంబర్లు నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు జనసైనికులు వీర మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత.


ప్రజలు సహకరించగలరు. ఎలక్రికల్ ఈఈ మధుకుమార్.

**పోడూరు, జులై 3,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** పోడూరు మండలంలో 33/11 పోడూరు సబ్ స్టేషన్ నందు 11 కేవీ లైన్ జిన్నూరు, మరియు 11కేవీ వేడంగి, రూరల్ లైన్లు మరమ్మత్తులు మరియు చెట్లు కొమ్మలు తొలగించడం కారణం చేత పోడూరు మండలం పరిధిలోని జగన్నాధపురం, కవిటం ,కవిటంలాకులు, మట్టపర్రు,వేడంగి,వేడంగి పాలెం,అన్నపూర్ణమ్మపేట, ల లో ది.04.07.2025న ఉదయం 7:00 ఓంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు విద్యుత్ సరఫరానిలిపి వేయ బడుతుందని,ప్రజలు సహకరించాలని ఎలక్ట్రికల్ ఈ.ఈ కొల్లాభతుల మధు కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

## పామిడి మండలంలో ప్రైవేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలి

పామిడి మండలం లో పర్మిషన్ లేని ప్రైవేట్ పాఠశాల పైన వెంటనే చర్యలు తీసుకోవాలి

పామిడి మండల ఎంఈఓ జయనాయక్ గారికి వినతి పత్రం



**ప్రజా జ్యోతి విలేకర్ జిల్లా** బ్యూరో సుబ్బు ఏఐఎస్ఎఫ్ గుంతకల్ నియోజవర్గ అధ్యక్షులు వి.వినోద్ పామిడి మండలం:ఏఅఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఈరోజు పామిడి మండలం లో స్థానిక ఎంఈఓ జయనాయక్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి ఏఐఎస్ఎఫ్ గుంతకల్ నియోజకవర్గం అధ్యక్షులు వి. వినోద్ మాట్లాడుతూ గుంతకల్ నియోజకవర్గం పామిడి మండలంలో ఉన్నటువంటి ప్రైవేట్ విద్యా సంస్థలు ఫీజుల దోపిడీలో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు అదేవిధంగా ఏ విద్యాసంస్థల్లో కూడా ఫీజు స్ట్రక్చర్ నిర్వహించలేదు ఇక్కడ ఉన్నటువంటి ప్రైవేట్ విద్యాసంస్థలు కొన్ని వాటికి పరిమిషన్ లేకుండా రెన్యువల్ చేయకుండా అలాగే నడుపుతున్నారు అదేవిధంగా ప్రతి ఒక్క ప్రైవేట్ విద్యాసంస్థలు బస్సులు సౌకర్యంలో చాల నిర్లక్ష్యంగా వహిస్తున్నారు ఇలాంటి ప్రైవేట్ విద్యాసంస్థలపైన వెంటనే చర్యలు తీసుకోవాలని తెలియజేస్తున్నాం లేని పక్షమున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పామిడి మండల నాయకులు చింటూ,వినయ్,మల్లీ,తదితరనాయకులు పాల్గొనడం జరిగింది

## ఈనెల 14న పోలవరం మరియు పురుషోత్తపట్నం ఫెర్రీ రేవు వేలం పాట... ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస బాబు



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూలై 3** పోలవరం మండలం మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు జరగవలసిన 2025- 26 సంవత్సరం వరకు సంబంధించి పోలవరం మరియు పురుషోత్తపట్నం రేవు పాట పోలవరం మండలం ప్రజా పరిషత్ అధ్యక్షులు సుంకర. వెంకటరెడ్డి,ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో సిహెచ్. శ్రీనివాస బాబు, తెలియజేశారు. ఈ రేవు పాట పాడే పాటదారులు సంబంధిత పత్రాలు అన్నీ ఉండాలని ఆయన పాతదారులను కోరారు. ఈ బహిరంగ వేలం పాట 14 /7/ 2025 తేదీన మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

# ప్రజల ప్రతి సమస్యను పరిష్కరిస్తా

**యువనేత రితేష్ రెడ్డి**

**బద్వేల్ జూలై 3 (ప్రజా జ్యోతి న్యూస్)** సుపరిపాలనలో తొలి అడుగు రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా ఈరోజు బద్వేలు మున్సిపాలిటీలోని 18 వ వార్డు సుందరయ్య కాలనీ, త్యాగరాజ కాలనీలలో బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితిష్ రెడ్డి పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం అందించిన పథకాలను వివరించుకుంటూ అందించబోయే పథకాల గురించి చెబుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల ప్రతి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పథకాలను వివరించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి



చంద్రబాబు నాయుడు గారు ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నా అభివృద్ధి సంక్షేమం దిశగా సుపరిపాలన అందిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి చంద్రబాబు గారు అహర్నిశల కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కృషిచేసే చంద్రబాబుకు



ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి అసెంబ్లీ అభ్యర్థి బొజ్జ రోసన్న, బద్వేల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు వెంగల్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పార్థసారథి, రైస్ మిల్ ప్రసాద్, జీవీ సుబ్బారెడ్డి, యానాద రెడ్డి, మిత్తి కాయల రమణ, లకిడి విజయ్, శివయ్య స్వామి, జహంగీర్, మహబూబ్ బాషా (బిగ్ బాస్) తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలలో సత్తా చాటుదాం:

**వైఎస్ఆర్సిపి జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పామిడి సాకే ఓబులేసు**

**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** అనంతపురం జిల్లా కేంద్రంలో గల వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ సభ్యులకు జిల్లా కమిటీ నగర కమిటీ సభ్యులకు అసెంబ్లీ నియోజకవర్గం టౌన్ మండల విభాగ అధ్యక్షులతో గురువారం ఎస్సీ సెల్ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ మనమంతా తిరుగులేని ఐక్యతతో స్థానిక సంస్థలను చాకచక్యంతో మనం కైవసం చేసుకోవాలన్నారు. అనంతరం ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పామిడి సాకే ఓబులేసు మాట్లాడుతూ ఎటువంటి స్వార్థం లేకుండా నిస్వార్థంతో నా ఎస్సీ లు అని పలికిన నాయకుడు ఎవరన్నా ఉన్నారంటే అది ఒక్క జగన్మోహన్ రెడ్డి మాత్రమే అని



అన్నారు. రాష్ట్ర చరిత్ర లో ఎస్సీ మహిళకు మొట్టమొదటిసారిగా హెూం మంత్రి ఇచ్చిన ఘనత ఒక వైయస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమే అన్నారు. మన జగనన్న,



వెనుకబడిన తరగతులను సామాజికంగా ముందుకు తీసుకురావడానికి సామాజిక సంస్కరణలు తీసుకొచ్చాడు అన్నారు. ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను కూడా తీసుకొచ్చాడు అన్నారు. అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో మనమందరం కృషిచేసి వైఎస్ఆర్సిపి ని బలోపేతం చేస్తూ మన సత్తా చాటాలన్నారు. పలువురు నాయకులు మాట్లాడుతూ వెనుకబడిన తరగతులకు న్యాయం జరగాలంటే అది ఒక వైఎస్ఆర్సిపి తోనే సాధ్యమన్నారు.

# బాపట్లకు బలమైన చరిత్ర కలెక్టర్ మురళికి ఒక బాధ్యతగా మారింది



సంక్షిప్తంగా మురళి కలెక్టర్ ఏడాది చరిత్ర
- కృష్ణానది వరదల సమయంలో నిరాశ్రయ ప్రజలకు అండగా నిలిచిన కలెక్టర్ ఎస్టీలు, దివ్యాంగుల కోసం ప్రత్యేక గ్రీవెన్స్ సెల్
- చీరాల కుప్పడం చీరలకు జాతీయ గుర్తింపు సాధించడంలో కీలక పాత్రపి 4 కింద రాష్ట్రంలోనే బాపట్ల జిల్లా ప్రథమ స్థానం
- పారిశుధ్యం, స్వచ్ఛతపై ప్రత్యేక శ్రద్ధ రూ.50 లక్షల నిధులతో పారిశుధ్య పరికరాల కొనుగోలు
- హాస్టళ్లలో మౌలిక వసతుల కల్పనకు రూ. 3 కోట్లకుపైగా నిధుల మంజూరు
- సూర్యలంక తీర ప్రాంత అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు
- మోటుపల్లి చారిత్రక ప్రాముఖ్యతను గుర్తించి పర్యాటకంగా అభివృద్ధికి చొరవ
- అనాధ శిశువుల పర్యవేక్షణకు సీసీ కెమెరాలతో శిశుగృహ పర్యవేక్షణ

**బాపట్ల జూలై 3 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పదవికి కాదు, బాధ్యతకు నిదర్శనంగా తన పాలనను తీర్చిదిద్దుకుంటూ ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేశారు బాపట్ల జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి. జిల్లా బాధ్యతలు స్వీకరించిన జూలై 4,



2024 నుంచి ఆయన సేవా యానం అనేక రంగాల్లో ప్రజల హృదయాలను చేరుకుంది. సేవా పరమార్థంతో పనిచేసే అధికారుల అవసరం ఉన్న సమయంలో, ప్రజల సమస్యలపై దృష్టి సారించి పరిష్కారానికి నడుం బిగించిన కలెక్టర్ మురళి పాలన అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. పర్యాటక రంగంలో స్పష్టమైన దిశ సూర్యలంక, నిజాంపట్నం, అడవి గ్రామం తదితర ప్రాంతాల పర్యాటక వనరులను వినియోగించి జిల్లాను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ముఖ్య ప్రణాళికలు రూపొందించి అమలుపరుస్తున్నారు. చెరువులు, మడ అడవుల అభివృద్ధికి విస్తృతంగా మొక్కలు నాటించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు పట్టం కట్టారు. విపత్తుల్లో సేవ కృష్ణానది వరద సమయంలో స్ఫూర్తిదాయక స్పందన పన్నెండు మండలాలను ప్రభావితం చేసిన వరదల సమయంలో కలెక్టర్ స్వయంగా పర్యటించి సహాయక చర్యలు పర్యవేక్షించారు. పడవల ద్వారా తాగునీరు, ఆహారం అందించడం, విద్యుత్, రహదారుల పునరుద్ధరణలో ఆయన చొరవ రాష్ట్ర ప్రభుత్వ ప్రశంసలకు పాత్రమైంది. చేనేతకు చైతన్యం చీరాల కుప్పడం చీరలకు జాతీయ గుర్తింపు లభించేలా కేంద్ర బృందానికి ప్రామాణిక నివేదిక అందించడంలో, చేనేత కళాకారుల జీవనవిధానాలపై దృష్టి సారించడంలో కలెక్టర్ పాత్ర ప్రాశస్త్యం పొందింది. ప్రతి



సమస్యకు స్పందన ప్రతి పౌరుడికి పరోపకార సంకల్పం ప్రతి సోమవారం ప్రజా సమస్యల వేదికకు వచ్చే అర్జీదారులకు ఉచిత భోజన వసతి కల్పిస్తూ అర్జీతో కాదు... ఆకలితో వెనుతిరగకూడదు అనే అభిప్రాయాన్ని కలెక్టర్ కార్యాచరణలో చూపిస్తున్నారు. పేదలకు ఆధార్ భవిష్యత్తుకు ఆధారం జిల్లాలో 48,700 మంది ఎస్టీలపై నిర్వహించిన సర్వే ద్వారా 1,900 మంది వద్ద ఆధార్ లేని పరిస్థితిని గుర్తించి, ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఆధార్ జారీ చేయడం ద్వారా పాలనలో స్థిరత కల్పించారు. హాస్టళ్లను మానవతా కేంద్రాలుగా మార్చిన కలెక్టర్ ఎస్సీ, బీసీ, రెసిడెన్షియల్ హాస్టళ్లలో మౌలిక సదుపాయాలకు రూ. 3 కోట్లకుపైగా నిధులు కేటాయించి, విద్యార్థులకు గీజర్లు, మినరల్ వాటర్, సీసీ కెమెరాలు, ఫర్నిచర్ అందించారు. పట్టణం పరిశుభ్రతకు ప్రజాగ్రహాన్ని మలచిన పరిపాలన చెత్త కుప్పలపై చర్యలు చెత్తను సంపదగా మలచే చర్యలు, గ్రీన్ అంబాసిడర్లకు రక్షణ పరికరాల పంపిణీ ద్వారా స్వచ్ఛత పట్ల స్పష్టమైన సంకల్పాన్ని కలెక్టర్ ప్రదర్శించారు. ఇది హెూదా కాదు ఇది బాధ్యత అన్న తన నమ్మకాన్ని చర్యల ద్వారా నిరూపించిన కలెక్టర్ మురళి సేవా ప్రస్థానం బాపట్ల జిల్లాకు పటిష్టమైన పరిపాలనను అందించింది. ప్రజా పాలన అంటే ఏమిటో ఆయన పనితీరే సాక్ష్యం.

# సుపరిపాలన తొలిఅడుగు 2 వ రోజు సందర్భంగా డోర్ టు డోర్ ప్రచారంలో పాల్గొన్న

**ఏపీ ట్రైకర్ బోరగం. శ్రీనివాస్**

**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూలై 3** రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా. చంద్రబాబు నాయుడు, ఆదేశాల మేరకు “సుపరిపాలన తొలిఅడుగు” ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం బుట్టాయగూడెం మండలం అంతిరవిడిగూడెం పంచాయతీ అంతిర్విడిగూడెం 2 వ రోజు సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ %ఽ% పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొరగం. శ్రీనివాసులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి కరపత్రాలు డోర్ టూ డోర్ కార్యక్రమంలో భాగంగా నేరుగా ప్రజల వద్దకు వెళ్ళి కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తయిన సందర్భంగా అమలు చేసిన సంక్షేమ పథకాలు గురించి వివరించటం జరిగింది. తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి 15 వేలు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు వృద్ధులు, వితంతువులకు 4 వేలు, దివ్యాంగులకు 6 వేలు, కిడ్నీ, కాలేయం, తలసిమియా బాధితులకు 10 వేలు, పూర్తి వైకల్యం ఉన్నవారికి 15 వేలు, దీపం పథకం ద్వారా ప్రతి ఒక్కరికి ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, 16, 347



డీఎస్సీ ఉద్యోగాలు, పోలీస్ శాఖలో నియామకాలు, అదేవిధంగా ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చి ప్రజలను ఆర్థికంగా అభివృద్ధిగా చేయడమే కాకుండా రాష్ట్రం అభివృద్ధి చేయటం, ఉపాధి కల్పన దిశగా కూటమి ప్రభుత్వం సుపరిపాలన లో దూసుకు వెళ్తుందని అన్నారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు అన్నదాత సుఖీభవ అమలు చేయటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మొగపర్తి. సొంబాబు,గద్దె. అబ్బులు, కుందుల. శ్రీను, ఆంద్రు శ్యామ్ కుమార్, కొమరం. మల్లేశ్వరరావు, పూసం. ముక్కామ్మ, తాతి దుర్గ, పూసం మంగరాజు, బట్ట. ముత్యాలరావు, బాబురావు, కంగాల. రామమ్మా, మనెల్లి. బాలు, తదితరులు పాల్గొన్నారు.

## తాడిపూడి ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు విడుదల

**జనవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు**



**తాళ్లపూడి, జూలై 3, ప్రజాజ్యోతి న్యూస్** కొవ్వూరు తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడిమండలంతాడిపూడి గ్రామంలో గోదావరికి పూజలు నిర్వహించి సారె సమర్పించి పంపు నంబర్-1 ను మంత్రి నిమ్మల రామానాయుడు, ఇతర ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసిగురువారం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు మాట్లాడుతూ, తాడిపూడి ఎత్తిపోతల పథకం ద్వారా తూర్పు గోదావరి , ఏలూరు జిల్లాలలోని 14 మండలాల్లోని 130 గ్రామాల్లో స్వయం ప్రవాహం ద్వారా మొదటి దశలో లక్షా 38 వేల ఎకరాల, రెండవ దశలో 68,600 ఎకరాల ఆయ కట్టు కు సాగు నీరు అందనుందనీ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు పేర్కొన్నారు. ఏలూరు, తూర్పుగోదావరి జిల్లాలో సుమారు 1,57,000 ఎకరాల ఆయకట్టుకు ఈ ఖరీఫ్ సీజన్ లోసాగునీరు అందించనున్నట్లు తెలిపారు. అదే సమయంలో 5,40,000 జనాభాకుత్రాగునీరు సరఫరా చేయుటకు ప్రతి పాదించినట్లు తెలియచేశారు. ప్రాజెక్టు ద్వారా తూర్పు గోదావరి ఏలూరు జిల్లాలోని 14 మండలాల్లోని 139 గ్రామాలకు తాగునీటి సరఫరా మెరుగవుతుందని, తద్వారా దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలకు పరిష్కారం లభించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్ట్ మొత్తం సామర్థ్యంలో 2,06,600 ఎకరాలకు గాను తూర్పు గోదావరి జిల్లాలో 1,01,785 లకి గాను 97,433 ఎకరాలకు సాగునీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటివెంకటరాజు, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ఆర్డీఓ రాణి సుస్మిత ద్విసభ్య కమిటీ సభ్యులుజొన్నలగడ్డసుబ్బరాయ,చౌదరి, కంఠమణి రామకృష్ణ,తాళ్లపూడి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నామన పరమేశ్వర రావు, నామా.కొండబాబు, కొటారు వెంకటరావు , ఆయా శాఖ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు

## సుపరిపాలన తొలి అడుగు డోర్ టు డోర్ లో పాల్గొన్న ఎమ్మెల్యే ముప్పిడి

**తాళ్లపూడి,జులై3, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడిమండలంతాళ్లపూడి గ్రామంలో సుపరి పాలన తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమం లో పాల్గొన్న కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ఈ సందర్భంగాఅయనమాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు డోర్ టు డోర్ కార్యక్రమం మొదలు పెట్టామని, ఇప్పటి వరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలు, సాధించిన విజయాలు త్వరలో కూటమి చేపట్టబోయే కార్యక్రమాలు డోర్ టు డోర్ సందర్శించి ప్రభుత్వం చేపట్టిన సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం విజయ వంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టుమెన్ కమిటీ సభ్యులు, మండలం టీడీపీ అధ్యక్షులు నామన. పరమేశ్వరరావు మరియు నాయకులు పాల్గొన్నారు

## సుపరిపాలన తొలి అడుగు డోర్ టుడోర్ లో పాల్గొన్న ఎమ్మెల్యే ముప్పిడి



**తాళ్లపూడి,జులై3, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడిమండలంతాళ్లపూడి గ్రామంలో సుపరి పాలన తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమం లో పాల్గొన్న కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ఈ సందర్భంగాఅయనమాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు డోర్ టు డోర్ కార్యక్రమం మొదలు పెట్టామని, ఇప్పటి వరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలు, సాధించిన విజయాలు త్వరలో కూటమి చేపట్టబోయే కార్యక్రమాలు డోర్ టు డోర్ సందర్శించి ప్రభుత్వం చేపట్టిన సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం విజయ వంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టుమెన్ కమిటీ సభ్యులు, మండలం టీడీపీ అధ్యక్షులు నామన. పరమేశ్వరరావు మరియు నాయకులు పాల్గొన్నారు

## సాంకేతిక పరిజ్ఞానంతో మహిళల రక్షణ యాజలిలో శక్తి యాప్‌పై శిక్షణ




**బాపట్ల జూలై 3 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** మహిళా రక్షణలో భాగంగా బాపట్ల జిల్లా పోలీస్ శాఖ శక్తి బృందాలు చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థినుల్లో చైతన్యం పెంచుతున్నాయి కర్లపాలెం మండలం యాజలిగ్రామంలోని జెడ్పీ హైస్కూల్లో గురువారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో శక్తి బృంద సభ్యులు పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని శక్తి బృందాల ఇన్‌చార్జ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు మార్గదర్శకత్వంలో హెడ్‌క్వార్టర్స్ శక్తి ఎస్ఐ అనిత అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌ను గుర్తించే తీరుతోపాటు బాల్య వివాహాల వల్ల కలిగే హానికర పరిణామాలు వాటిని నిషేధించే చట్టం గురించి విద్యార్థినులకు తెలియజేయడం అత్యంత అవసరం అని చెప్పారుశక్తి యాప్ యొక్క ఉపయోగాలు (సోస్) బటన్ పనితీరు అత్యవసర సమయంలో పోలీస్ సహాయం ఎలా అందుకుంటారన్న అంశాలపై విద్యార్థినులకు ప్రాక్టికల్ అవగాహన కల్పించారు ప్రతి అమ్మాయిలోనూ ఆత్మవిశ్వాసం ఉండాలి తమ హక్కులను గురించి తెలుసుకోవాలని ఆమె ప్రేరేపించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు జానకి, వేణు, మునిబాబు, కుటుంబరావు నాయక్‌లు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థినుల నుంచి సానుకూల స్పందన లభించిందని శక్తి బృందం తెలిపింది.

# రాబోయే రోజులు మనవి...రాబోయే ప్రభుత్వం మనది

ఏడాదిలో సూపర్ సిక్స్ హామీలను అమలు చేయలేని అసమర్ధుడు చంద్రబాబు
అన్యాయం జరుగుతున్న ప్రజల తరపున ప్రతీ ఒక్క కార్యకర్త నిలబడాలి : మాజీ స్పీకర్ తమ్మినేని
సీతారాం కూటమి మోసాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్ళాలి
బాబు షూరిటీ....మోసం గ్యారెంటీ : మాజీ మంత్రి బొత్స సత్యన్నారాయణ
సంపద సృష్టి అంటే అప్పులు చేయడం కాదు
అన్ని వర్గాలకు సమన్యాయం చేసిన నాయకుడు వైఎస్ జగన్
రీ కాల్ మేనిఫెస్టో ను ప్రతీ ఇంటికి తీసుకువెళ్ళాలి
బాబు మోసాన్ని ప్రజలకు తెలియజేయాలి : మాజీ మంత్రి కురసాల కన్నబాబు







**శ్రీకాకుళం ,ప్రజా జ్యోతి న్యూస్ :** రాబోయే రోజులు మనవి, రాబోయే ప్రభుత్వం మనది మన నాయకుడు రానున్న ఎన్నికల్లో మళ్ళీ ముఖ్యమంత్రి అవ్వడం ఖాయం , ఏ ఒక్క కార్యకర్త అధైర్య పడవద్దు అని మాజీ స్పీకర్ , పి. ఏ.సి కమిటీ మెంబర్ తమ్మినేని సీతారాం అన్నారు. శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో పేరుతో వైఎస్సార్సీపీ నాయకులు , కార్యకర్తలతో జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఏం సాధించారని సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం నిర్వహిస్తున్నారని విమర్శించారు. ఏడాదిలో చేసినది సుపరిపాలన కాదు మోసపు పాలన అని ప్రజలు తెలుసుకోవాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ఏడాదిలో అమలు చేయలేని నాయకుడు చంద్రబాబు అని ఎద్దేవా చేశారు. ప్రజల్లో ఒక ఏడాది కాలంలోనే ఒక ప్రభుత్వంపై ఏనాడు ఇంత వ్యతిరేకత రాలేదని తెలిపారు.హామీల అమలుపై ఎవరూ ప్రశ్నించడానికి వీలు లేకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ రెడ్ బుక్ రాజ్యాంగానికి కూటమి ప్రభుత్వం తెరలేపిందన్నారు. మూడు సార్లు కేంద్ర మంత్రిగా ఉన్న రామ్మోహన్ నాయుడు జిల్లాకు ఒక్క మంచి పని అయినా చేశారా అని ప్రశ్నించారు. కర్నూలు లో విమానాలు తిప్పుతాను అంటూ రామ్మోహన్ నాయుడు గొప్పలు చెబుతున్నారు....విశాఖలో విమాన సర్వీస్ లు ఆగిపోతుంటే ఏమీ చెయ్యట్లేదు గానీ కర్నూలులో తిప్పుతారు అంట అని ఎద్దేవా చేశారు.ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ కూటమి హయంలో బెదిరింపుల రాజ్యం రాజ్యమేలుతోందన్నారు. ఏ ఒక్క హామీని అమలు చేయట్లేదని వైసిపి విస్తృతంగా పోరాటం చేస్తే తల్లికి వందనం అమలు చేశారన్నారు..ప్రజల తరుపున బాబు చేసిన మోసాన్ని సమిష్టిగా గొంతెత్తి మాట్లాడాల్సిన బాధ్యత ప్రతీ వై ఎస్ ఆర్ సి పి కార్యకర్తపై ఉందన్నారు. ప్రజలకు ఎక్కడైతే అన్యాయం జరుగుతుందో కేసులతో టిడిపి నేతలు ఎవరినైతే వేధిస్తున్నారో వారి అందరి తరుపున పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కురసాల కన్నబాబు మాట్లాడుతూ చంద్రబాబు వంద అబద్ధాలు చెబితే లోకేష్ రెండు వందల అబద్ధాలు చెబుతారన్నారు.శాసన సభ సాక్షిగా రైతు భరోసా ఏప్రిల్, మే మాసం లో అమలు ఇస్తాను అని చెప్పి లోకేష్ మోసం చేశాడన్నారు.చంద్రబాబు నాయుడు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా ఇటు రైతులను అటు మహిళలకు వెన్నుపోటు పొడవడం వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు.సంపద సృష్టించడం అంటే అప్పులు చేయడమేనా చంద్రబాబు అని ప్రశ్నించారు.కులం, మతం, ప్రాంతం చూడకుండా పథకాలు అమలు చేసిన ఘనత వై ఎస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. రీ కాల్ చంద్రబాబు మానిఫెస్టో ని ప్రతీ గ్రామానికి ప్రతీ ఇంటికి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సీఎం ,జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్ ,మాజీ మంత్రి సీదిరి అప్పల రాజు , వైఎస్సార్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు ,మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి,మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ ,,వైసిపి రాష్ట్ర కార్యదర్శి కిల్లి వెంకట సత్యన్నారాయణ ,వైసిపి నియోజకవర్గ సమన్వయ కర్త చింతాడ రవికుమార్ , జిల్లా అధికార ప్రతినిధి కోట గోవింద రావు , మామిడి శ్రీకాంత్,వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి గ్రామ సభలు మార్గదర్శకం

ఎంపీటీసీ తాంద్ర సాంబశివరావు
కర్లపాలెం మండలం కొత్త నందాయపాలెంలో గ్రామ సభ



**బాపట్ల జులై 3 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** కర్లపాలెం మండలంలోని కొత్త నందాయపాలెం గ్రామంలో జరిగిన గ్రామ సభలో ఎంపీటీసీ సభ్యులు తాంద్ర సాంబశివరావు, గ్రామ సర్పంచ్ శ్రీమతి ఆట్ల వెంకటేశ్వరమ్మ అయ్యప్ప రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ తాంద్ర మాట్లాడుతూ, గ్రామ సమస్యలను సభల్లో ప్రస్తావించడం అభినందనీయమని, దీనివల్ల సామూహిక చర్చల ద్వారా పరిష్కారాలు లభిస్తాయని తెలిపారు. పంచాయతీ హ్యాండ్‌పంప్ దొంగతనంపై స్పందించిన సర్పంచ్, నూతన హ్యాండ్‌పంప్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. గాలి వానలతో దెబ్బతిన్న వీధి లైట్లను త్వరితగతిన బాగు చేస్తామని సర్పంచ్, సెక్రటరీ అట్ల మురళి రెడ్డి తెలిపారు.గ్రామంలో ఎస్టీ కాలనికి రహదారి, స్కూల్ భవనాల కొరత వంటి సమస్యలు అధికారుల దృష్టికి వెళ్లినా పరిష్కారం లభించకపోవడంతో త్వరలో బాపట్ల ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు. రైతులు పంటల నమోదు చేయాలని ఎంపీటీసీ విజ్ఞప్తి చేశారు. ఇక ఐదు సంవత్సరాలుగా గ్రామస్తులకు సేవలందించిన సచివాలయం సిబ్బందికి ఎంపీటీసీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రావి రాంబాబు రెడ్డి, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో ఇంటింటా సంక్షేమం




ఎమ్మెల్యే కూన రవికుమార్

**ఆమదాలవలస ,ప్రజా జ్యోతి న్యూస్:** కూటమి ప్రభుత్వం హయంలో ప్రతీ ఇంటా సంక్షేమం వెల్లువిరిస్తుందని ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస మండలం టి జొన్నవలస గ్రామంలో కూటమి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమాన్ని సందడిగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతీ ఇంటికి వెళ్లి ఏడాది కాలంలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కూటమి పాలన పట్ల ప్రతీ ఒక్కరూ సంతోషంగా ఉన్నారని ఈ సందర్భంగా స్పష్టమైందన్నారు. పేదవాడి కళ్ళల్లో ఆనందం చూడటమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఆ దిశగా అభివృద్ధి ,సంక్షేమాన్ని సమపాళ్ళలో చేపడుతూ రాష్ట్ర అభివృధికి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు నూక రాజు ,కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ , నారాయణపురం ప్రాజెక్టు చైర్మెన్ సనపల డిల్లీ ,జిల్లా తెలుగుమహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాత ,నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు

## పట్టిసీమ నుండి గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు విడుదల చేసిన...

జలవనరుల శాఖ మంత్రి
డాక్టర్ నిమ్మల రామానాయుడు..



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూలై 3** పట్టిసీమ నుండి గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు విడుదల చేసిన జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల. రామానాయుడు కార్యక్రమంలో పాల్గొని ఆనందం వ్యక్తం చేసిన సాగునీటి సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు గోదావరికి వరదలు వచ్చిన నేపథ్యంలో ఈరోజు మధ్యాహ్నం పట్టిసీమ ఎత్తిపోతల పథకం నుంచి గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు శాస్త్రయుక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి పంపులను స్విచ్ ఆన్ చేసి గోదావరి జలాలను కృష్ణా డెల్టా కు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులతో పాటు రాష్ట్ర సాగునీటి సంఘాల సారథులు, సాగునీటి సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, కృష్ణా తూర్పు డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ లు యార్లగడ్డ రవిబాబు, చలసాని శ్రీధర్ తదితరులు పాల్గొని సకాలంలో కృష్ణా డెల్టా కు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రెండవ సారి జూలై 3 నే గోదావరి జలాలను అందించినందుకు జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడును దుశ్యాలువతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్చం అందచేశారు.

## పిజిఆర్ఎస్ లో లోపాలు తొలగించాలి

కలెక్టర్ మురళి



**బాపట్ల జూలై 3 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పిజిఆర్ఎస్ అర్జీలను సకాలంలో, నిబంధనల మేరకు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి సీజీఓ చిన్నారావు అమరావతి నుంచి నిర్వహించిన వీడియో సమీక్షలో ఆయన మాట్లాడారు.పిజిఆర్ఎస్ అర్జీలపై ప్రజాభిప్రాయ సేకరణలో బాపట్ల జిల్లాలో ఇప్పటివరకు 3,046 మంది నుంచి అభిప్రాయాలు పొందామని కలెక్టర్ తెలిపారు. దివ్యాంగులు, ఎస్టీ ప్రజలకు ప్రత్యేక దృష్టితో ప్రతి నెల నాలుగో శుక్రవారం ప్రత్యేక పిజిఆర్ఎస్ నిర్వహిస్తున్నామని తెలిపారు. అర్జీదారుల సౌకర్యార్థం ఉచిత భోజనం, కలెక్టరేట్‌లో ప్రత్యేక సెల్, పర్యవేక్షణ కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. అధికారులు మీ పని విధానాన్ని మార్చుకోండి, మీ కారణంగా ప్రభుత్వానికి ప్రతిష్టకి మచ్చ పడకూడదు అని కలెక్టర్ హెచ్చరించారు.సీఎంఓ సీజీఓ చిన్నారావు మాట్లాడుతూ, మండల స్థాయిలో అధికారులు బాధ్యతగా వ్యవహరించకపోతున్నారని విమర్శించారు. మార్టూరులో 431 అర్జీలు రాగా, కేవలం 86 మంది అభిప్రాయాలే సేకరించారని, రెవెన్యూ సర్వేయర్లు పనితీరు బలహీనంగా ఉందని పేర్కొన్నారు.సమీక్షలో జిల్లా రెవిన్యూ అధికారి గంగాధర్ గౌడ్, పిజిఆర్ఎస్ నోడల్ అధికారి నాగిరెడ్డి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆమదాలవలస నియోజకవర్గం లో ఆముదాలవలస మండలం లోని టి జొన్నవలస గ్రామం లో కూటమి ఏడాది సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం ఘనంగా నిర్వచించిన ఆముదాలవలస గౌరవ శాసన సభ్యులు రాష్ట్ర పియుసి చైర్మన్ శ్రీ కూన రవి కుమార్ గారు



కూటమి ప్రభుత్వం ఏడాది సుపరి సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఈరోజు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఆముదాలవలస నియోజకవర్గంలోని ఆముదాలవలస మండలంలోని టి జొన్నవలస గ్రామంలో కూటమి ముఖ్య నాయకులు మరియు కూటమి కార్యకర్తలు మరియు అశేషమైన ప్రజల సహకారంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు టి జొన్నవలస గ్రామంలోని ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం మరియు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడం జరిగింది మరియు ప్రతి పేదవాడి కళ్లల్లో ఆనందం చూడడం కోసమే మన గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు పనిచేస్తున్నారని తెలియచెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ముఖ్య నాయకులు మండల అధ్యక్షులు నూక రాజు గారు మరియు కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ గారు, నారాయణ పురం ప్రాజెక్టు చైర్మన్ సనపల డిల్లీ గారు, జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు తమ్మినేని సుజాత గారు మరియు గ్రామ టీడీపీ నాయకులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భీమవరంలో ఇంటింటా ప్రచారం



**అనంతగిరి జులై 3.ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అభివృద్ధి చేస్తూ సమాన అవకాశాల్లో సురక్షిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా పెద్దపీట వేస్తూ వడివడిగా తొలి విజయాన్ని అందుకున్న కూటమిప్రభుత్వం సుపరిపాలన పేరుతో ఇంటింట ప్రచారంలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం గుమ్మ కోటగ్రామపంచాయతీ పరిధి భీమవరం గ్రామంలో గురువారం నాడు అనంతగిరి మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మజ్జి భీమరాజు. క్లస్టర్ ఇంచార్జి బిడ్డ మహేష్. మండల కార్యదర్శి నానాజీ తదితరులు ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధిసంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. తల్లికి వందనం. ఉచిత దీపం పథకం. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పెంపు తదితర అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా అందుతున్నాయా లేదని ఇంటింటి కెళ్ళి ప్రజలను కలిసిఅడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలుబాగున్నాయని సకాలంలో అందుతున్నాయనిమరిన్ని పథకాల అమలుపరిచి పేదలను ఆదుకోవాలని కోరినట్లునాయకులు తెలిపారు.

# పార్టీ బలోపేతం దిశగా చర్యలు





మండల కమిటీల నియామకం పై విస్తృతస్థాయి సమావేశం
ఎమ్మెల్యే కూన రవికుమార్

**ఆమదాలవలస ,ప్రజా జ్యోతి న్యూస్:** గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ బలోపేతమే ధ్యేయంగా ఆ దిగగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ అన్నారు. ఇందులో భాగంగా పార్టీ అధిష్ఠానం మేరకు మండల పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆమదాలవలస పట్టణంలో ఎస్.ఎస్.ఎన్ కళ్యాణ మండపంలొ మండల టిడిపి నాయకులు ,క్లస్టర్ ఇంచార్జి లు, యూనిట్ ఇంచార్జిలు ,కుటుంబ సాధికారిక సారథులు ,గ్రామ కమిటీలు ,మండల కమిటీలు నియామకంపై విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. అందరితో చర్చించి మండల పార్టీ కార్యవర్గం నియామకం చేపట్టారు. ఈ సమావేశానికి ఏపి ట్రెడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మెన్ వజ్జ బాబూరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగరాజు , తదితర నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## పగిడిరాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన పబ్లిక్ హెల్త్ నర్సు లక్ష్మీదేవి పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి అతిథులుగా హాజరైన

డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ రఘురాం రెడ్డి



**ప్రజా జ్యోతి తుగ్గలి** వైద్య ఆరోగ్యశాఖలో ఉద్యోగం చేయడం ఎంతో పుణ్యం అని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ రఘురాం రెడ్డి అన్నారు. గురువారం పగిడిరాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన పబ్లిక్ హెల్త్ నర్సు లక్ష్మీదేవి పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పదవీ విరమణ చేసిన లక్ష్మీదేవి హెల్త్ అసిస్టెంట్ గా, సూపర్వైజర్ గా, పబ్లిక్ హెల్త్ నర్స్ గా ఈ ప్రాంతంలో పనిచేసి ఎంతో మంది పేదలకు వైద్యం అందించి ఈ ప్రాంత ప్రజల మన్నలను పొందారని తెలిపారు. పదవీ విరమణ చేసిన లక్ష్మీదేవి మాట్లాడుతూ తన పదవీకాలం ఎక్కువ గా పగిడిరాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేశానని, ఈ ప్రాంత ప్రజలు తనను ఎంతో ఆదరించారని, వారు ఆదరణను ఎప్పటికీ మరువనన్నారు. అలాగే తనతో పనిచేసిన వైద్య సిబ్బంది, వైద్యులు కూడా తనకు ఉద్యోగరీత్యా సహకారం అందించారని వారి సహకారం కూడా మరువనని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి లు డాక్టర్ ఎం. ఎం. పాషా, డాక్టర్ సుజాత, ఏపీ ఎన్జీవో సంఘం నేత సాయిబాబా, రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగుల సంఘం నేత టిఎండి హుస్సేనీ, ఎం పి హెచ్ ఈవో బండయ్య, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ పరమేష్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చెడువేసనలకు దూరంగా ఉండండి





( **ప్రజా జ్యోతి రిపోర్టర్ ) జులై 03** వెల్దుర్తి మండలఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు వెల్దుర్తి పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ ఆర్. వెంకటేశ్వర్లు మరియు హొంగార్డు జే దేవదానం రామల్లకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఈగల్ ప్రోగ్రాం గురించి అనగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి వారు మంచి చదువులు చదువుకుంటే భవిష్యత్తులో ఉద్యోగాలు పొందుకుంటారు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారు వారు బంగారు బాటలో నడుస్తారు అవేర్నెస్ ప్రోగ్రాం మరియు యు టీజింగ్ మరియు సైబర్ క్రైమ్ ప్రోగ్రాం కండక్ట్ చేయడమైనది ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు మా సూచనలు సలహాలు

# వైయస్సార్ పార్టీని పట్టుదలతో బలపరచాలి ప్రజల గుండెల్లో జగనన్న ఉన్నాడు





**(ప్రజా జ్యోతి రిపోర్టర్ ) వెల్దుర్తి జూలై 03** వైయస్సార్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ గారు అన్నారు. జిల్లా అనుబంధ సంఘాలలో. వైయస్సార్ పార్టీ కర్నూలు జిల్లా మైనార్టీ విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమితులైన వెల్దుర్తి మండలం రామళ్లకోట గ్రామం మహమ్మద్ హుస్సేన్, వైయస్సార్ పార్టీ కర్నూలు జిల్లా సాంస్కృతిక విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమితులైన వెల్దుర్తి మండలం రామళ్లకోట బీటీ నాయుడు,కర్నూలు జిల్లా యువజన విభాగ కమిటీ సెక్రటరీగా గూడెంపాడు రేమట నరేంద్రనాథ్ రెడ్డి,కర్నూలు జిల్లా రైతు విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా అమకతాడు మాజీ ఎంపీటీసీ వై. మధుసూదన్ నాయుడు క్రిష్ణగిరి మండలం వాణిజ్య విభాగ అధ్యక్షులుగా గూడెంపాడు బోయ మాధవస్వామి కర్నూల్ లోని స్వగృహంలోని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ గారిని కృష్ణగిరి మండల అధ్యక్షులు డాక్టర్ కంగాటి వెంకటరామిరెడ్డిలి గారిని కలిసి పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ పటిష్టతకు నాయకులు కార్యకర్తలతో కలిసి కృషి చేయాలని సూచించారు. వెల్దుర్తి మండలం రామళ్ళకోట గ్రామ వైఎస్ఆర్ నాయకులు కార్యకర్తలు క్రిష్ణగిరి మండలం వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రజాశక్తి ఫౌండేషన్ పోస్టర్ ఆవిష్కరణ

**అన్నవరం జూలై 3 ప్రజా జ్యోతి రిపోర్టర్ పీఎస్వీ ప్రసాద్** తెలుగుదేశం పార్టీకి అనుబంధంగా పనిచేస్తున్న లోకేష్ ప్రజాశక్తి ఫౌండేషన్ పోస్టర్‌ను అనకాపల్లి టీడీపీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర చేతుల మీదగా ఆవిష్కరించారు. కార్యక్రమానికి రాష్ట్ర ఫౌండేషన్ అధ్యక్షుడు చదరం తులసిరామ్, కాకినాడ జిల్లా అధ్యక్షుడు మొగల్తుర్తి సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ప్రజల సమస్యలు తెలుసుకొని పార్టీకి చేరవేయడమే లక్ష్యంగా ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. జిల్లా స్థాయి కమిటీలు త్వరలో ప్రకటిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నూకాంబిక దేవస్థానం చైర్మన్ పీలా నాగ శీను, డైరెక్టర్ పోలమేర ఆనంద్ కుమార్, టీడీపీ నాయకులు సందిన చినబాబు, ఎస్. భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బుజ్జమ్మ నివాసంలో కలసిన ఎంపీడీవో జ్యోతి

గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తా ఎంపీడీవో



**ప్రజా జ్యోతి దేవనకొండ** గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానాన్ని ఎంపీడీవో జ్యోతి పేర్కొన్నారు. గురువారం జిల్లెల్లుడు బులుకల గ్రామంలో రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బుజ్జమ్మ నివాసంలో ఎంపీడీవో కలిశారు. ముందుగా కప్పట్రాళ్ల బుజ్జమ్మకు పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు తెలియజేశారు.

## మిషన్ వాత్సల్య పై అవగాహన సదస్సు

బాలల భవిష్యత్తుకు ప్రతి పౌరుడి బాధ్యత అవసరం: ఎమ్మెల్యే సత్యప్రభ



**కాకినాడ జూలై 3 ( ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం మండలంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో "మిషన్ వాత్సల్య పేరుతో బాలల పరిరక్షణ చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యురాలు సత్యప్రభ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శిశు సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన ఉయ్యాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు. వారి భద్రత, అభివృద్ధి సమాజం మొత్తం బాధ్యతగా భావించాలి అని పేర్కొన్నారు. బాల్య వివాహాలు, బాల కార్మికులు, శిశు అమ్మకాల వంటి సమస్యలపై సమగ్ర అవగాహన కలిగి ఉండేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. బాలల సంక్షేమానికి అనేక పథకాలు అమలులో ఉన్నప్పటికీ, అవి పటిష్ఠంగా అమలవుతూ లబ్ధిదారులకు అందేలా చూడటం అధికారుల కర్తవ్యమని ఆమె అన్నారు. చట్టాలతో పాటు వ్యక్తిగత పరివర్తన సొసైటీ లో మార్పుకు దారి తీస్తుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఎన్డీఏ కూటమికి చెందిన నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం:

ఎమ్మెల్యే వేగేశన



**బాపట్ల, జూలై 3 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** కూటమి ప్రభుత్వం ఏడాది పాలన సందర్భంగా, సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం బాపట్ల పట్టణం 13, 14వ వార్డుల్లో శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు నేతృత్వంలో నిర్వహించబడింది. ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తూ కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఎమ్మెల్యే వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం. రహదారుల అభివృద్ధికి 12 వేల కోట్ల రూపాయలు, రైతుల ధాన్యం కొనుగోలుకు 13.5 వేల కోట్ల రూపాయలు, ఉచిత గ్యాస్, అన్న క్యాంటీన్లు, తల్లికి వందనం, ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగ భృతి, అన్నదాత సుఖీభవ పథకాలు అన్నీ ప్రజల కోసం తీసుకొచ్చిన చర్యలు, అని పేర్కొన్నారు. కూటమి పాలనలో రాష్ట్రానికి 9.30 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాతా జయప్రకాశ్ నారాయణ, గొలపల శ్రీనివాసరావు, నర్రా వీరాంజనేయులు, బోయిన సాంబయ్య, పార్టీ నేతలు, బూత్, యూనిట్ ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు

## చిలకలగేడ్డ గ్రామంలో తెలుగుదేశం నాయకులు ఇంటింట ప్రచారం



**అనంతగిరి జులై 3. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** మండలంలో చిలకలగేడ్డ పంచాయతీ చిలకలగేడ్డ గ్రామంలో తెలుగు దేశం పార్టీ మండల శాఖఅధ్యక్షుడు ఎస్. సుబ్బారావు ఆధ్వర్యంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఇంటింటా తిరిగి నేరుగా ప్రజలను కలిసి కూటమి ప్రభుత్వం పాలన అభివృద్ధి పథకాలు మునుముందుకు ప్రవేశపెట్టబోయే పథకాలను వివరించారు. తెలుగుదేశం పాలన బాగుందని పథకాలు సక్రమంగా అందుతున్నాయని ఎటువంటిఇబ్బంది లేదని సూపర్ సిక్సుథకాలు విజయవంతం అవుతాయని ప్రజలు చెప్పడంతో నాయకుల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భీమరాజు. మండల క్లస్టర్ ఇంచార్జి బాబి. మండల కార్యదర్శి చిట్టిబాబు. చిలకలగెడ్డ పంచాయతీ కమిటీ అధ్యక్షుడు పైడిరాజు. క్లస్టర్ ఇంచార్జ్ మహేష్. భూత్ ఇంచార్జ్ వెంకటేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com